రిపోర్టర్లు కావలెను
తొలి సమయం
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.
ఇంకెందుకు ఆలస్యం...
9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 292 సోమవారం 10-11-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

# నేను చెప్పేది రాసి పెట్టుకోండి - 2034 వరకు మాదే అధికారం


- మీట్ ది ప్రెస్‌లో రేవంత్ రెడ్డి
- సీఎం రేవంత్‌రెడ్డి మీట్ ది ప్రెస్ - 2034 వరకు తమదే అధికారం అని ధీమా
- బీఆర్ఎస్, కేసీఆర్‌పై విమర్శలు చేసిన సీఎం రేవంత్‌రెడ్డి

2023 నుంచి పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యత తనపై ఉందన్నారు. మాజీ సీఎం కేసీఆర్ పథకాలను కొనసాగిస్తూ అదనంగా అనేక కొత్త పథకాలు తెచ్చానని తెలిపారు. హైదరాబాద్‌లోని తాజ్ కృష్ణాలో జరిగిన మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఎవరిది అగ్రికల్చర్, ఎవరిది డ్రగ్స్ కల్చర్ : ఎవరిది అగ్రికల్చర్, ఎవరిది డ్రగ్స్ కల్చరో ప్రజలు ఆలోచించుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. గల్లీ గల్లీలో గంజాయి కల్చర్ తీసుకొచ్చింది ఎవరో ఆలోచించాలని కోరారు. సెంటిమెంటా, డెవలప్ మెంటా, జూబ్లీహిల్స్ ప్రజలు తేల్చుకోవాలన్నారు. గతంలో పీజేఆర్ చనిపోయినప్పుడు కేసీఆర్ అభ్యర్థిని నిలబెట్టి ఎన్నికలు తెచ్చారని అన్నారు. రాంరెడ్డి వెంకటరెడ్డి విషయంలోనూ కేసీఆర్ అదే విష సంస్కృతి తెచ్చారని ధ్వజమెత్తారు. మాగంటి గోపీనాథ్ నాకు మిత్రుడే, కానీ నియోజకవర్గం అభివృద్ధి చేయాలి కదా అని పేర్కొన్నారు.నేను చెప్పేది రాసి పెట్టుకోండి - 2034 వరకు మాదే అధికారం : మీట్ ది ప్రెస్‌లో రేవంత్ రెడ్డిఉపఎన్నికల్లో పోటీ పెట్టే విషసంస్కృతిని తీసుకొచ్చిందే కేసీఆర్ అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు. ఫేక్ సర్వేలకు మీడియా దయచేసి ప్రాధాన్యం ఇవ్వొద్దని కోరారు. 1994-2004 మధ్య టీడీపీ, 2004-2014 మధ్య కాంగ్రెస్ పాలించాయని, అలాగే 2014-2023 మధ్య బీఆర్ఎస్ పాలించిందని తెలిపారు. ఇప్పుడు 2023 నుంచి పదేళ్లు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉంటుందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌ను అభివృద్ధి చేసే బాధ్యత మాపై ఉందన్నారు. జూబ్లీహిల్స్

మిగతా 2లో




# ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా ఉత్తరాఖండ్ : ప్రధాని మోదీ



పెద్దసంఖ్యలో తీర్థయాత్ర స్థలాలున్న ఉత్తరాఖండ్ ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా మారగలదని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఇక్కడి ఆలయాలు, ఆశ్రమాలు, ధ్యాన, యోగ కేంద్రాలను ప్రపంచ నెట్‌వర్క్‌తో అనుసంధానం చేయొచ్చన్నారు. డెహ్రాడూన్‌లో జరిగిన ఉత్తరాఖండ్ రజతోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని మోదీ, 8వేల 2వందల 60కోట్ల వ్యయంతో కూడిన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఉత్తరాఖండ్ అన్నిరంగాల్లో అభివృద్ధి సాధించినట్లు చెప్పారు. 2లక్షల కోట్ల వ్యయంతో కూడిన మౌలిక సదుపాయాలకు సంబంధించిన పనులు జరుగుతున్నట్లు తెలిపారు. 25ఏళ్లక్రితం 4వేల కోట్లు ఉన్న ఉత్తరాఖండ్ బడ్జెట్ ఇప్పుడు లక్ష కోట్లు దాటినట్లు ప్రధాని మోదీ చెప్పారు. "ఉత్తరాఖండ్‌కు అసలైన గుర్తింపు దాని అధ్యాత్మికశక్తి. ఉత్తరాఖండ్ అనుకుంటే కొన్నేళ్లలోనే ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా మారగలదు. ఇక్కడి ఆలయాలు, ఆశ్రమాలు, ధ్యాన, యోగ కేంద్రాలను ప్రపంచ నెట్‌వర్క్‌తో అనుసంధానం చేయొచ్చు. దేశ విదేశాల నుంచి ప్రజలు ఆరోగ్యం కోసం ఇక్కడికి వస్తుంటారు. ఔషధ మూలికలు, ఆయుర్వేద ఔషధాలకు డిమాండ్ వేగంగా పెరుగుతోంది. గత 25ఏళ్లలో ఆరోమెటిక్ మొక్కలు, ఆయుర్వేద మూలికలు, యోగం, ఆరోగ్య పర్యాటకంలో ఉత్తరాఖండ్ అద్భుతమైన ప్రగతి సాధించింది"మరోవైపు ముఖ్యమంత్రి పుష్కర్‌సింగ్ ధామి నేతృత్వంలో ఉత్తరాఖండ్‌లో ప్రవేశపెట్టిన యూనిఫాం సివిల్ కోడ్ (ఉమ్మడి పౌరస్మృతి) ఇతర రాష్ట్రాలకు నమూనాగా నిలుస్తోందని మోదీ అన్నారు. మత మార్పిడి, అల్లర్లకు వ్యతిరేకంగా చట్టాలు సహా జాతీయ ప్రయోజనాల కోసం రాష్ట్రం సాహసోపేతమైన విధానాలను అవలంభిస్తోందని ప్రశంసించారు. అదే విధంగా బీజేపీ హయాంలో

మిగతా 2లో

# పాక్‌కు అర్థమయ్యే భాషలోనే భారత్ సమాధానం చెప్పాలి: మోహన్ భాగవత్



# 'బిహార్‌లో చొరబాటుదారుల కారిడార్ నిర్మాణానికి ప్రయత్నాలు'

## విపక్షాలపై అమిత్ షా ఫైర్



బిహార్‌లో ఎన్నికల ప్రచారం చేస్తున్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా విపక్ష పార్టీలపై విమర్శల వర్షం కురిపించారు. ప్రధాని మోదీ బిహార్‌లో పారిశ్రామిక కారిడార్ నిర్మించాలని అనుకుంటూ ఉంటే, మహాగఠ్‌బంధన్ కూటమి మాత్రం చొరబాటుదారుల కోసం కారిడార్ నిర్మించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు.
"ఇటీవల రాహుల్ గాంధీ, లాలూ కుమారుడు (తేజస్వి యాదవ్) బిహార్‌లో 'ఓటర్ అధికార్ యాత్ర' చేపట్టారు. దీని ప్రధాన లక్ష్యం బిహార్‌లో నివసిస్తున్న పేదలు, దళితులు, ఈబీసీల జీవితాల్లో మార్పు తీసుకురావడం కాదు, కేవలం చొరబాటుదారులను రక్షించడం. వాస్తవానికి ప్రతిపక్షాలు ఓటు బ్యాంకు రాజకీయాలు చేస్తున్నాయి. ప్రధాని మోదీ ఇక్కడ పారిశ్రామిక కారిడార్ ఏర్పాటు చేయాలని చూస్తుంటే, విపక్షాలు మాత్రం చొరబాటుదారుల కోసం కారిడార్ నిర్మించడానికి ప్రయత్నం చేస్తున్నాయి."
- అమిత్ షా, కేంద్ర హోంమంత్రి
రెండో, చివరి దశ బిహార్ అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి ఇదే చివరి రోజు. అందుకే బిహార్‌లోని ససారాం, అర్వాల్ పట్టణాల్లో అమిత్‌షా ర్యాలీ చేపట్టారు. ఆ ర్యాలీలో మాట్లాడుతూ, భవిష్యత్‌లో పాకిస్థాన్‌పై వేసే ప్రతి మోర్టార్ షెల్‌ను బిహార్‌లోని ఆయుధ కర్మాగారంలో తయారు చేస్తారని పేర్కొన్నారు. దేశంలో ఓట్ల చోరీ జరుగుతోందని రాహుల్ గాంధీ చేసిన ఆరోపణలపైనా అమిత్ షా తీవ్రంగా స్పందించారు. ఓటు చోరీ జరిగిందని భావిస్తే, ఎన్నికల కమిషన్‌కు అధికారికంగా ఎందుకు ఫిర్యాదు చేయరు? అని అమిత్ షా ప్రశ్నించారు."కేంద్రంలో మన్మోహన్ సింగ్,

మిగతా 2లో

# ఓట్ల చోరీ విషయంలో మోదీ, అమిత్ షా ఎక్కడికెళ్లినా దొరికిపోతారు:



ఓట్ల చోరీ విషయంలో ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలు దేశంలో ఏ ప్రాంతానికి వెళ్లినా చివరకు దొరికిపోతారని కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఈ మేరకు బిహార్‌లోని కిషన్‌గంజ్‌లో జరిగిన ర్యాలీలో రాహుల్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని ఉద్దేశించి కీలక వ్యాఖ్యలు చేశారు. బీజేపీ, ఆరెస్సెస్‌లు దేశాన్ని విభజించేందుకు యత్నిస్తున్నాయని, కానీ ఇండియా కూటమి మాత్రం దేశాన్ని ఐక్యంగా ఉంచేందుకు కృషి చేస్తోందని ఆరోపించారు.
ఓట్ల చోరీ గురించి ప్రస్తావిస్తూ, మహారాష్ట్ర, హరియాణా, కర్ణాటకల్లో ఓట్ల చోరీపై ఆధారాలు చూపించామని రాహుల్ గాంధీ తెలిపారు. కానీ ప్రధాని మోదీ, కేంద్రమంత్రి అమిత్ షా, ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌లు ఆ విషయంపై స్పందించలేదని పేర్కొన్నారు. వాస్తవాలన్నీ ప్రజల ముందు బయటపడ్డాయని వెల్లడించారు. బిహార్ ప్రజలంతా కలిసి ఓట్ల చోరీని సమర్థంగా అడ్డుకుంటే బిహార్‌లో 100శాతం ఇండియా కూటమి అధికారం చేపడుతుందని చెప్పారు. అందుకోసం రైతులు, కార్మికులు, యువతా అంతా కలిసికట్టుగా ముందుకు రావాలని కోరారు.అదే విధంగా తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే రాష్ట్రంలో

మిగతా 2లో

# అమెరికాలో షట్‌డౌన్ ఎఫెక్ట్- 1,000కి పైగా విమాన సర్వీసులు రద్దు


- ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని అంటున్న ప్రయాణికులు




అమెరికాలో షట్‌డౌన్ కారణంగా విమానయాన రంగంపై కూడా తీవ్ర ప్రభావం పడింది. 1,000కు పైగా విమానాల సర్వీసులు రద్దయ్యాయి. దీంతో ప్రయాణికుల్లో ఆందోళన నెలకొంది. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని ప్రయాణికులు అంటున్నారు. ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికి విమాన సేవల్లో కోత విధించాలని నిర్ణయం తీసుకోవడంతో ఈ ఇబ్బందులు తలెత్తాయి.షట్‌డౌన్ కారణంగా విమాన సేవల్లో కోత విధించినున్నట్లు దేశ రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ ప్రకటించారు. దీని ప్రకారం దేశంలోని రద్దీ ఎక్కువగా ఉండే 40 ప్రాంతాల్లో 10 శాతం విమాన సర్వీసులను రద్దు చేయాలని ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ ఆదేశించింది. దీనిని శుక్రవారం(నవంబర్ 7) నుంచి అమల్లోకి తీసుకొచ్చారు. పరిమిత

మిగతా 2లో

# 'స్వచ్ఛమైన గాలి కావాలి'- కాలుష్యంపై 'ఇండియా గేట్' వద్ద నిరసనలు




2

దిన పత్రిక
తొలి సమయం



# నేను చెప్పేది రాసి పెట్టుకోండి - 2034 వరకు మాదే అధికారం

గెలవాల్సిందే, అభివృద్ధి జరగాల్సిందేనని చెప్పారు.
జూబ్లీహిల్స్ ఎన్నికలో కాంగ్రెస్ గెలుపు ఖాయం : జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ గెలుపు ఖాయమని సీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో ఎంత మెజారిటీతో గెలుస్తామో చెప్పలేమన్నారు. జూబ్లీహిల్స్‌లో బీజేపీ డిపాజిట్ కోల్పోవడం ఖాయమని అన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ విలీనాన్ని తాను అడ్డుకున్నానని కవితే చెప్పారు కదానని రేవంత్ గుర్తుచేశారు.కేసీఆర్‌తోనే బీఆర్ఎస్ పని అయిపోయిందని సీఎం రేవంత్‌రెడ్డి ఎద్దేవా చేశారు. జూబ్లీహిల్స్‌లో గెలిపించాలని కేసీఆర్ ఇప్పటివరకు విజ్ఞప్తి ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. తన కళ్లముందే బీఆర్ఎస్ కూలిపోతుంటే కేసీఆర్ మౌనంగా కుమిలిపోతున్నారని అన్నారు. ఎన్నికల విషయంలో నాది లీడర్ మైండ్‌సెంట్ కాదని, క్యాడర్ మైండ్‌సెట్ అని చెప్పారు.
కేటీఆర్‌ను అరెస్టు కోసం గవర్నర్ అనుమతి కోరాం : ఫార్ములా వన్ కేసులో కేటీఆర్‌ను అరెస్టు చేయడానికి గవర్నర్ అనుమతి కోరామని సీఎం రేవంత్‌రెడ్డి అప్పటి విషయాలను గుర్తు చేశారు. 3 నెలలు అవుతున్నా కేటీఆర్ అరెస్టుకు గవర్నర్ అనుమతి ఇవ్వలేదన్నారు. కాళేశ్వరం విచారణను సీబీఐకి తాము అప్పగించామని, ఇంతవరకూ సీబీఐ కాళేశ్వరంపై ఎందుకు విచారణ ప్రారంభించలేదని ప్రశ్నించారు.
"బీజేపీ, బీఆర్ఎస్‌ది ఫెవికాల్ బంధం. జూబ్లీహిల్స్‌లో డిపాజిట్ తెచ్చుకుంటే బీజేపీ దేశం మొత్తం గెలిచినట్లే. మరో 8 ఏళ్లు మేమే అధికారంలో ఉంటాం. 2028 డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు రావు. 2029 జూన్‌లో జమిలి ఎన్నికలు వస్తాయి. నేను చెప్పేది రాసి పెట్టుకోండి. 2034 జూన్ వరకూ కాంగ్రెస్సే అధికారంలో ఉంటుంది. జూబ్లీహిల్స్ నియోజవర్గానికి ఏటీసీ మంజూరు చేస్తాం." - రేవంత్‌రెడ్డి, ముఖ్యమంత్రి

# ప్రపంచ ఆధ్యాత్మిక రాజధానిగా ఉత్తరాఖండ్ : ప్రధాని మోదీ

'ఉత్తరాఖండ్ భారతదేశ ఆధ్యాత్మిక జీవితానికి గుండె చప్పుడు. గంగోత్రి, యమునోత్రి, కేదార్‌నాథ్, బద్రీనాథ్, జగేశ్వర్, ఆది కైలాష్ ఇటువంటి తీర్థయాత్ర స్థలాలు మన భక్తికి చిహ్నాలు. ప్రతి ఏటా లక్షలాది మంది భక్తులు ఈ పవిత్ర స్థలాలను దర్శించుకుంటారు. ఈ ఒక్క ఏడాదే 17 లక్షల మంది భక్తులు కేదార్‌నాథ్‌ను సందర్శించారు. ఉత్తరాఖండ్ పర్యాటక రంగానికి కేంద్ర బిందువుగా మారుతోంది' అని ప్రధాని మోదీ అన్నారు.అదేవిధంగా ఉత్తరాఖండ్ ప్రభుత్వం చేపట్టిన 'వోకల్ ఫర్ లోకల్' కార్యక్రమాన్ని మోదీ ప్రశంసించారు. దీనివల్ల స్థానిక ఉత్పత్తులకు జీఐ ట్యాగులు వచ్చాయన్నారు. బద్రి ఆవు నెయ్యి బాగా ప్రాచుర్యం పొందిందన్నారు. రాష్ట్రంలో తయారు చేసిన అనేక ఉత్పత్తులు ఇప్పుడు డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో అందుబాటులో ఉన్నాయన్నారు.
ఉత్తరాఖండ్ రాష్ట్ర పోరాటంలో ప్రాణాలు త్యాగం చేసిన వారిని ప్రధాని మోదీ గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర ప్రజల పోరాటాలా తనకు స్ఫూర్తినిచ్చాయన్నారు. డబుల్ ఇంజిన్ బీజేపీ ప్రభుత్వం, ఉత్తరాఖండ్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళ్లడానికి కృషి చేస్తోందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ రూ.8,140 కోట్లకు పైగా విలువైన వివిధ అభివృద్ధి ప్రాజెక్టు పనులను ప్రారంభించి వాటికి శంకుస్థాపన చేశారు. తాగునీరు, నీటిపారుదల, సాంకేతిక విద్య, ఇంధనం, పట్టణాభివృద్ధి, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి వంటి కీలక రంగాలను దోహదం చేస్తాయని తెలిపారు. వీటితో పాటు ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన కింద 28,000 మందికి పైగా రైతులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లోకి రూ. 62 కోట్ల నిధులను విడుదల చేశారు.

# ఓట్ల చోరీ విషయంలో మోదీ, అమిత్ షా ఎక్కడికెళ్లినా దొరికిపోతారు

విద్యారంగాన్ని బలోపేతం చేస్తామని రాహుల్ హామీ ఇచ్చారు. దేశంలో ప్రధాని మోదీ, బిహార్ ముఖ్యమంత్రి నీతీశ్ కుమార్ ఉపాధిని నాశనం చేశారని మండిపడ్డారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంలేదని ఆరోపించారు. స్థానికంగా అనేక పంటలు పండుతాయి, కానీ గడిచిన ఇరవై ఏళ్లలో ఒక్క ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను కూడా ఏర్పాటు చేయలేదని తెలిపారు. ప్రజలతో ఎప్పుడైనా మాట్లాడితే కదా, వారి అవసరాలను తెలుసుకునేది అని రాహుల్ విమర్శించారు.
గతంలో కూడా ఎస్ఐఆర్ పై కీలక వ్యాఖ్యలు చేసిన రాహుల్
అంతకుముందు కూడా ఎస్ఐఆర్ ప్రక్రియ గురించి రాహుల్ ప్రస్తావించారు. ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాలతో కలిసి ఎన్నికల ఫలితాలను ఈసీ తారుమారు చేస్తోందని, ఇది రాజ్యాంగాన్ని అతిక్రమించడమేనని దుయ్యబట్టారు. రాజ్యాంగం ఒక మనిషికి ఒక ఓటు హక్కును మాత్రమే కల్పించిందని, కానీ హరియాణాలో మాత్రం అందుకు విరుద్ధంగా జరిగిందని ఆరోపించారు. హరియాణాలో 2 కోట్ల మంది ఓటర్లు ఉన్నారని, పోలింగ్ జాబితాలో 25 లక్షలకు పైగా ఓట్లు నకిలీవని పేర్కొన్నారు. మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లోనూ ఇదే జరిగిందని వ్యాఖ్యానించారు. ఇప్పుడు బిహార్‌లో కూడా అదే చేయబోతున్నారని అనుమానం వ్యక్తం చేశారు. బిహార్‌లో లక్షలాది మంది కాంగ్రెస్, మహాగఠ్‌బంధన్ ఓటర్ల పేర్లు తొలగించి, వాటి స్థానంలో నకిలీ ఓట్లు జత చేశారని రాహుల్ ఆరోపించారు. ఎస్ఐఆర్ అనేది కేవలం ఓట్ల చోరీని కప్పిపుచ్చేందుకు జరుగుతున్న ప్రయత్నమని రాహుల్ ఆరోపించారు. తమ వద్ద వివరణాత్మక సమాచారం ఉందన్న రాహుల్ తగిన సమయానికి మిగతా ఆధారాలను కూడా బయటపెడతామని చెప్పారు.

# 'బిహార్‌లో చొరబాటుదారుల కారిడార్ నిర్మాణానికి ప్రయత్నాలు'- విపక్షాలపై అమిత్ షా ఫైర్

సోనియా గాంధీ, లాలూ నేతృత్వంలోని ప్రభుత్వం ఉన్నప్పుడు, ఉగ్రవాదులు మన దేశంలో ఇష్టానుసారంగా దాడి చేశారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. మేము ఉగ్రవాదులను వారి ఇళ్లలోనే కొడుతున్నాం. భవిష్యత్‌లో పాక్ ఉగ్రవాదులు మళ్లీ మనపై దాడి చేయడానికి ధైర్యం చేస్తే, వారు కాల్చే బుల్లెట్లకు మోర్టార్ షెల్స్‌తో ప్రతీకారం తీర్చుకుంటాం. ఆ మోటార్ షెల్స్ ఎక్కడ తయారు చేస్తారో మీకు తెలుసా? బిహార్‌లోని ససారంలో వాటిని తయారు చేస్తారు."
- అమిత్ షా, కేంద్ర హోంమంత్రి

రామమందిర నిర్మాణాన్ని అడ్డుకున్నారు!

"550 ఏళ్ల క్రితం మొఘల్ చక్రవర్తి బాబర్ మన ఆయోధ్య రామాలయాన్ని ధ్వంసం చేశాడు. ఆ రామాలయాన్ని నిర్మించడానికి మేము ప్రయత్నిస్తే, దానిని అడ్డుకునేందుకు కాంగ్రెస్, ఆర్‌జేడీ ప్రయత్నించాయి. కానీ నేను, మోదీ అధి కారంలో ఉండడం వల్ల, ఆ అయోధ్యలో ఆకాశమంత ఎత్తైన ఆలయ నిర్మాణం జరిగింది" అని అమిత్ షా పేర్కొన్నారు.

విపక్షాలు తుడిచిపెట్టుకుపోతాయ్!

"ప్రస్తుత ఎన్నికల ఫలితాలను నేను ముందుగానే చెప్పగలను. బిహార్‌లో ఇది నా 37వ ర్యాలీ. లాలూజీ, అతని మిత్రులు మొదటి దశ ఎన్నికల్లోనే తుడిచిపెట్టుకుపోతారని నేను బలంగా చెప్పగలను" అని అమిత్ షా జోస్యం చెప్పారు.

'ఎర్ర జెండా'పైనా విమర్శలు

మహాగఠ్‌బంధన్‌తో జతకట్టిన సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పైనా అమిత్ షా విమర్శలు గుప్పించారు. "మోదీ నాయకత్వంలో మేము నక్సలిజం ముప్పును తొలగించాం. కానీ ఈ ఎర్ర జెండా వాళ్లకు కొంచెం అవకాశం ఇచ్చినా, బిహార్‌లో మళ్లీ వామపక్ష తిరుగుబాట్లు చెలరేగుతాయని' అన్నారు.ఇక అమిత్ షా కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీపై కూడా విమర్శలు సంధించారు. "ఎన్‌డీఏ అభ్యర్థులకు అనుకూలంగా ఈవీఎం బటన్‌లు నొక్కండి.

# అమెరికాలో షట్‌డౌన్ ఎఫెక్ట్- 1,000కి పైగా విమాన సర్వీసులు రద్దు

సంఖ్యలో ఉన్న ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌పై ఒత్తిడి తగ్గించడానికే ఈ నిర్ణయం తీసుకున్నట్లు రవాణా శాఖ మంత్రి సీన్ డఫీ తెలిపారు. పరిస్థితి మరింత అదుపుతప్పితే అదనపు ఆంక్షలు విధిస్తామని మంత్రి డఫీ వెల్లడించారు. ఇది ప్రజల భద్రత కోసం తీసుకున్న నిర్ణయమని తెలిపార. షట్‌డౌన్ ముగిస్తే పరిస్థితి మెరుగవుతుందని అన్నారు.
%శుక్రవారం ఒక్కరోజే 1,000కు పైగా విమానాలు రద్దు అయ్యాయని ఫ్లైట్ అవేర్ వెబ్‌సైట్ వెల్లడించింది. ఇది గురువారం కంటే ఐదు రెట్లు ఎక్కువ అని తెలిపింది. రేగన్ జాతీయ విమానాశ్రయంపై దీని ప్రభావం ఎక్కువగా పడింది. 18శాతం అంటే 81 విమానాలు రద్దయ్యాయి. షికాగో ఓ హేర్, అట్లాంటా, డల్లాస్, డెన్వర్ వంటి కేంద్రాల్లో కూడా 3% వరకు విమానాలు రద్దయ్యాయి.
అయితే ఈ చర్యతో ప్రయాణికులు క్యూల్లో నిలబడి సెక్యూరిటీ చెక్‌కు గంటల తరబడి వేచిచూడాల్సి వస్తోంది. హ్యూస్టన్‌లోని జార్జ్ బుష్ ఇంటర్‌కాంటినెంటల్ ఎయిర్‌పోర్ట్, అట్లాంటా, డల్లాస్, డెన్వర్, చార్లెట్ వంటి ప్రధాన కేంద్రాల్లో పెద్ద ఎత్తున సెక్యూరిటీ లైన్లు కదల్లేకపోవడంతో ప్రయాణికులు నేలపై కూర్చోవాల్సి వచ్చింది. ఇలాంటి పరిస్థితి ఎప్పుడూ చూడలేదని ప్రయాణీకులు అంటున్నారు. రీషెడ్యూల్ చేయడం వల్ల చివరికి ట్రక్ వెళ్తున్నట్లు ఓ సర్జన్ తెలిపారు.
%సరుకు రవాణాపై కూడా ప్రభావం
ప్రభుత్వ షట్‌డౌన్ కారణంగా ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్లు, విమానాశ్రయ భద్రతా సిబ్బంది సహా వేలాది మంది కీలక ఉద్యోగులకు జీతాలు అందడం లేదు. దీంతో సిబ్బంది కొరత ఏర్పడింది. చాలామంది అనారోగ్య కారణాలతో సెలవులు పెడుతుండటం వల్ల ఏటీసీ సేవలకు అంతరాయం కలుగుతోంది. ఇక అమెరికాలో మొత్తం విమాన సరుకు రవాణాలో సగం వరకు ప్రయాణికుల విమానాల ద్వారానే జరుగుతుంది. అందువల్ల ఈ షట్‌డౌన్ ఇంకా కొనసాగితే సరుకు రవాణా ఖర్చులు కూడా పెరగవచ్చని నిపుణులు అంటున్నారు.
%డెన్వర్ విమానాశ్రయంలో ప్రయాణీకులు (%ఫూా)
%రీబుక్ చేసే ప్రయత్నం
యునైటెడ్, అమెరికన్ ఎయిర్‌లైన్స్ చాలా మంది ప్రయాణికులను రీబుక్ చేయగలిగాయి. డెల్టా 170 విమానాలను, అమెరికన్ రోజుకు 220 విమానాలను, సౌత్‌వెస్ట్ 120 విమానాలను రద్దు చేసింది.

ప్రయాణికులకు సూచనలు
ఎయిర్‌లైన్స్ నిపుణులు ప్రయాణికులను శాంతంగా ఉండమని, ప్రత్యామ్నాయ విమానాల వివరాలు ముందుగానే తెలుసుకోవాలని సూచిస్తున్నారు. 'మీ ఫ్లైట్ రద్దయితే, రీఫండ్ హక్కు ఉంటుంది. కానీ భోజనం లేదా హోటల్ ఖర్చులు ఎయిర్‌లైన్ పరిధిలో ఉండవు' అని యుఎస్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ తెలిపింది.

## పాక్‌కు అర్థమయ్యే భాషలోనే భారత్ సమాధానం చెప్పాలి: మోహన్ భాగవత్

: పాకిస్థాన్‌కు అర్థమయ్యే భాషలోనే భారత్ సమాధానం చెప్పాలని ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ అన్నారు. నిజాయితీ గల స్నేహితునిగా భారత్‌కు సహకరించటం ద్వారానే దాయాదికి మేలు జరుతుందన్నారు. సంఘ్ ఆవిర్భవించి వందేళ్లు పూర్తయిన సందర్భంగా బెంగళూరులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మోహన్ భాగవత్ పాల్గొన్నారు. పాకిస్థాన్‌కు నష్టం జరిగేలా భారత్ ప్రతిసారి ఓడించాలని సూచించారు. దానివల్ల పాకిస్థాన్ శాశ్వతంగా పశ్చాతాపం చెందకతప్పదని సంఘ్ చీఫ్ అభిప్రాయపడ్డారు.'పాకిస్థాన్‌తో ఎల్లప్పుడూ మనం శాంతినే కోరుకుంటాం. పాకిస్థానే మనతో శాంతి కోరుకోవటం లేదు. భారత్‌కు హానిచేయటం ద్వారా ఎంతోకొంత సంతృప్తి చెందినంతకాలం పాకిస్థాన్ అలాగే చేస్తూనే ఉంటుంది. పాకిస్థాన్‌తో శాంతికి మార్గం ఏమంటే మనవైపు నుంచి ఉల్లంఘన జరగకూడదు. కానీ శాంతిని పాకిస్థాన్ ఉల్లంఘిస్తే అది ఎప్పుడూ విజయం సాధించలేదు. ఎంత ఎక్కువగా ప్రయత్నిస్తే అంతఎక్కువ నష్టపోతుంది. మనం కూడా ఆవిధంగా చేస్తే ఉదాహరణకు 1971 పాకిస్థాన్ దండయాత్ర చేసింది. భారత్‌కు 90వేల మంది సైనికులను కోల్పోయింది. ఆ విధంగా వరుసగా జరిగితే పాకిస్థాన్ ఒకరోజు పాఠం నేర్చుకుంటుంది. అందువల్ల యుద్ధం చేయటానికి పోటీపడే కంటే మనకు సహకరించమే మేలని అర్థమవుతుంది. వారికి మరో భాష అర్థమవుతుందని అనుకోవటం లేదు. పాకిస్థాన్‌కు అర్థమయ్యే భాషలోనే మనం చెప్పాలి. భారత్‌ను ఏమి చేయలేమనే విషయం పాక్‌కు అర్థంకావాలి. సన్నిహితంగా, స్నేహంగా, నిజాయితీగా, సహకరించటమే మార్గమని అర్థంచేసుకోవాలి. పాక్ పదేపదే చేసే కుట్రలను ఎదుర్కొనేందుకు మనం సిద్ధంగా ఉండాలి. తగిన విధంగా సమాధానం చెప్పాలి. ఎల్లప్పుడూ ఓడించాలి. నష్టం జరిగిన ప్రతిసారి పశ్చాతాపం చెందుతుంది. ఇలా జరుగుతూ ఉంటే ఒకరోజు పాకిస్థాన్‌కు అర్థమవుతుంది' అని మోహన్ భాగవత్ అన్నారు.
ఆర్ఎస్ఎస్ సంస్థను ఇప్పటి వరకు అధికారికంగా ఎందుకు రిజిస్టర్ చేయలేదని ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలపై మెహన్ భాగవత్ స్పందించారు. హిందూ ధర్మం కూడా ఎక్కడా నమోదు చేసుకోలేదు. అదే విధంగా తాము కూడా ప్రత్యేకంగా రిజిస్టర్ చేసుకోవాల్సిన అవసరం లేదు. వివిధ రాష్ట్రాల ప్రభుత్వాలు ఆర్ఎస్ఎస్ గుర్తింపు లేని సంస్థగా పేర్కొంటున్నారు. అలాంటప్పుడు గుర్తింపే లేని సంస్థను గతంలో మూడు సార్లు ఎలా బ్యాన్ చేశారు? తమ సంస్థ గుర్తింపు పొందిందనడానికి ఇంతకన్నా ఆధారాలు ఏముంటాయి. 1925లో ఆర్ఎస్ఎస్‌ను స్థాపించినట్లుగా నాటి బ్రిటిష్ ప్రభుత్వంతో అధికారికంగా నమోదు చేయించాలా? దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఆర్ఎస్ఎస్‌ను అధికారికంగా నమోదు చేసుకోవడాన్ని భారత ప్రభుత్వం తప్పనిసరి చేయలేదు. ఆదాయపు పన్ను శాఖ, కోర్టులు ఆరెస్సెస్‌ను వ్యక్తుల సంఘంగా గుర్తించాయి. దానిలో భాగంగానే దానిని పన్నుల నుంచి మినహాయించాయి' అని మోహన్ భాగవత్ పేర్కొన్నారు.
కర్ణాటకలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించాలని కోరుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు కాంగ్రెస్ నాయకుడు ప్రియాంక్ ఖర్గే ఓ లేఖ రాశారు. ఆర్ఎస్ఎస్ గుర్తింపు లేని సంస్థ. ప్రభుత్వ మైదానాలు, ఉద్యానవనాలు, పాఠశాలల ఆవరణలు, క్రీడా మందిరాలు తదితరాల్లో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను బ్యాన్ చేయాలి' అని లేఖలో పేర్కొన్నారు.

## 'స్వచ్ఛమైన గాలి కావాలి'- కాలుష్యంపై 'ఇండియా గేట్' వద్ద నిరసనలు

దేశ రాజధాని దిల్లీలో కాలుష్య తీవ్రతతో గాలి నాణ్యత రోజు రోజుకూ క్షీణిస్తోంది. ప్రభుత్వం సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తూ దిల్లీ వాసులు ఆందోళనలు చేపట్టారు. వివిధ వర్గాల ప్రజలతో పాటు తల్లిదండ్రులు, పర్యావరణ కార్యకర్తలు ఇండియా గేట్ వద్ద భారీ నిరసనకు దిగారు. ముఖ్యంగా చిన్నారులతో కలిసి అనేక మంది మహిళలు హాజరై, ప్రభుత్వం తక్షణమే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.
"మాకు ఉన్నది ఒకటే సమస్య. అది స్వచ్ఛమైన గాలి. ఈ సమస్య అనేక ఏళ్లుగా ఉన్నా, ఇప్పటికీ సరైన చర్యలు తీసుకోలేదు. ఇది రాజ్యాంగ హక్కులను అతిక్రమించడమే అవుతుంది. దాదాపు 10 ఏళ్లుగా ఈ సమస్యతో బాధపడుతున్నాం. ప్రజల ఆరోగ్య, హక్కుల గురించి ఎవరూ ఆలోచించడం లేదు. ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు మాకు అర్థం కావడం లేదు. మేము శాంతియుతంగా ఇక్కడ నిరసన చేపట్టాం. కానీ పోలీసులు వచ్చి మమ్మల్ని లాకెళ్లి బస్సుల్లో ఎక్కించారు. ఇది రాజకీయ అంశం కాదు. కేవలం స్వచ్ఛమైన గాలి కోసం మాత్రమే పోరాడుతున్నాం."స్వచ్ఛమైన గాలిని అందించడంలో దిల్లీ ప్రభుత్వం విఫలమైందని మరో నిరసనకారుడు ఆరోపించారు. మాజీ సీఎం షీలా దీక్షిత్ హయాంలో దిల్లీ 'గ్రీన్ క్యాపిటల్'గా ఉండేదని, ఇప్పుడు ప్రపంచంలోనే అత్యంత కాలుష్య నగరాల్లో చేరిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై రాజకీయ నాయకులు మాత్రం బాధ్యత వహించకుండా ఒకరిపై ఒకరు నిందలు వేసుకుంటున్నారని మండిపడ్డారు.
"ప్రజా ప్రతినిధులతో సమావేశం కావాలని కోరుతున్నాం. ముఖ్యమంత్రి అపాయింట్‌మెంట్ కోరినప్పటికీ నిరాకరించారు. కాలుష్య తీవ్రత వల్ల చిన్నారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అందుకే తల్లిదండ్రులు భారీ స్థాయిలో వీధుల్లోకి వచ్చి నిరసన చేపట్టారు. ప్రతి ముగ్గురు చిన్నారుల్లో ఒకరి ఊపిరితిత్తులు దెబ్బతింటున్నాయి. స్వచ్ఛమైన గాలిలో పెరిగే పిల్లలతో పోలిస్తే వీరి జీవితకాలం దాదాపు 10 సంవత్సరాలు తక్కువగా ఉంటోంది."
అయితే, ఎలాంటి అనుమతులు లేకుండా ఇండియా గేట్ వద్ద నిరసనలకు దిగారని పేర్కొంటూ పలువురు నిరసనకారులను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు వెల్లడించారు. ఇండియా గేట్ నిరసనల ప్రాంతం కాదని డీసీపీ దేవేశ్ మహాలా తెలిపారు. వీఐపీ రాకపోకలతో పాటు భద్రత కారణాల దృష్ట్యా బలగాలను మోహరించినట్లు చెప్పారు. నిరసనల కోసం నిబంధనల ప్రకారం జంతర్ మంతర్ వద్ద అనుమతి తీసుకుని చేపట్టాలని సూచించారు. కాగా, ఆదివారం దిల్లీలో గాలి నాణ్యత తీవ్రంగా పడిపోయింది. ఉదయం సమయంలో గాలి నాణ్యత సూచిక 391గా నమోదు కాగా ఆ తర్వాత కాస్త తగ్గింది. సాయంత్రం 4 గంటల సమయంలో గాలి నాణ్యత సూచిక 370గా నమోదైంది.

## వచ్చే ఏప్రిల్ 10న తమిళనాడు ఎన్నికలు? - బీజేపీ చీఫ్ నాగేంద్రన్ కీలక వ్యాఖ్యలు

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికలపై ఆ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు నాగేంద్రన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఏడాది ఏప్రిల్ 10న రాష్ట్రంలో ఎన్నికలు జరగనున్నాయని ఓ కార్యక్రమంలో వెల్లడించారు. అయితే ఎన్నికల నిర్వహణకు సంబంధించి ఈసీ నుంచి అధికారికంగా ఎటువంటి ప్రకటన రాకముందే ఆయన అలా చెప్పడం అందరిని ఆశ్చర్యానికి గురిచేసింది. కాగా, వచ్చే ఏడాది మే 10తో తమిళనాడు అసెంబ్లీ గడువు ముగియనుంది. ధర్మపురిలో నిర్వహించిన ఓ సభలో ఆయనతో పాటు అన్నాడీఎంకే మాజీ మంత్రి కేపీ అన్బళగన్, తదితరులు పాల్గొన్నారు.'రాష్ట్రంలో వచ్చే ఏడాది ఏప్రిల్ 10న ఎన్నికలు జరగనున్నాయి. ఎడప్పాడి పళనిసామి ఎన్‌డీయే అభ్యర్థి. ఇది బలమైన కూటమిగా నిలుస్తుంది. కేంద్రంలో నరేంద్ర మోదీ, రాష్ట్రంలో పళనిసామి చేతులు కలిపితేనే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం పనిచేస్తుంది. కేంద్రం నుంచి నిధులు వస్తాయి. గడిచిన ఐదేళ్లలో రాష్ట్ర ప్రజల కోసం ముఖ్యమంత్రి స్టాలిన్ ఏమీ చేయలేదు. గడిచిన 11ఏళ్లలో ప్రధాని మోదీ రాష్ట్రానికి రూ.14లక్షల కోట్లు ఇచ్చారు. డీఎంకే పాలనను గద్దె దించేందుకు బీజేపీ-అన్నాడీఎంకే కూటమి ఏర్పడింది. ఏప్రిల్ 10న ఎన్నికలు, అంటే 140 రోజులకు కౌంట్‌డౌన్ మొదలైంది. డీఎంకే ప్రభుత్వానికి పళనిసామి ముందుమాట రాస్తే, బీజేపీ దానికి ముగింపు ఇస్తుంది' అని నాగేంద్రన్ పేర్కొన్నారు. ఈసీ కంటే ముందే ఎన్నికలపై నాగేంద్రన్ ప్రకటన ఇప్పుడు సర్వత్రా ఆసక్తిగా మారింది.మరోవైపు వచ్చే ఏడాది అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో తమిళనాట రాజకీయం వేడెక్కుతోంది.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



తొలి సమయం పెద్ద వంగర నవంబర్ 9పెద్దవంగర మండలం లోని పోచారం శివారు భద్రు తండాకు చెందిన ధరావత్ సోమని (41) ఇటీవల మరణించగా1997-98 పదో తరగతికి చెందిన పూర్వ విద్యార్థులు స్నేహితుడి కుటుంబానికి అండగా నిలిచారు. ఆదివారం సోమని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుడి కుటుంబ సభ్యులకు రూ. 21.వేలను ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొమరమల్లు, సంపత్, రాము, సోమన్న, శ్రీనివాస చారి, లక్ష్మణ్, మేనక, రోజా, లలిత, కళ్యాణి, నాగమణి, ఉదయ్, కుమార్, నరేష్ రమేష్, చంద్రశేఖర్, శ్రీను, సతీష్, శ్రీను, మురళి, సుధాకర్, రమేష్, రామకృష్ణ, గోపాల్, స్వామి, ఎర్రన్న, మహేందర్ తదితరులు పాల్గొన్నారు

## తొర్రూర్ పట్టణ వాసికి వాసవి మీడియా రత్న అవార్డు

### అవార్డు అందుకున్న దాస సాయి తేజ



తొలి సమయం తొర్రూర్ నవంబర్ 09 వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆధ్వర్యంలో శనివారం సికింద్రాబాద్ లోని హెడ్ ఆఫీస్ లో ఆ సంస్థ ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఇరుకుల రామకృష్ణ నిర్వహించిన కలం యోధులకు సన్మాన మహోత్సవం కార్యక్రమంలో తొర్రూర్ పట్టణానికి చెందిన దాస సాయి తేజకు వాసవి మీడియా రత్న అవార్డు 2025 అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ కమిషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి హాజరయ్యారు. ముఖ్య అతిథి చేతుల మీదుగా

వాసవి మీడియా రత్న అవార్డ్ తో పాటు సన్మాన పత్రం 1116 రూపాయల చెక్కు షీల్డ్ తో పాటు శాలువా తో సన్మానించారు. అనంతరం సాయి తేజ మాట్లాడుతూ ప్రతిక్షణం ప్రజల కోసం వార్తలు స్వీకరించి ప్రజలకు అందిస్తున్న జర్నలిస్టులను గుర్తించి అవార్డు అందజేసిన వాసవి క్లబ్ బాధ్యులకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో 300 మంది ఆర్యవైశ్య జర్నలిస్టులు , వాసవి క్లబ్ బాధ్యులు మరియు ప్రోగ్రాం కన్వీనర్ దోసపాటి.వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలు బంద్ పెట్టిన కాంగ్రెస్ పార్టీనీ బొంద పెట్టాలి.





తొలి సమయం, వనపర్తి, నవంబర్ 08సునితమ్మ గెలుపు ప్రగతికి మలుపు.రహ్మత్ నగర్ డివిజన్లో మాజీ మంత్రి ఇంటింటి ప్రచారం.జూబ్లిహిల్స్ ఉపఎన్నికలో చివరిరోజు మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి విస్తృతంగా పర్యటించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా గౌరవ మాజీ మంత్రివర్యులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ కారుకు బుల్డోజర్ కు,లేడీకి(మహిళకు) రౌడీకి మధ్య జరుగుతున్న సమరంలో బి.ఆర్.ఎస్ పార్టీదే విజయమని ధీమా వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ ఎన్ని ప్రలోభాలు చేసినా, దౌర్జన్యాలకు పాల్పడినా ప్రజలు స్పష్టతతో ఉన్నారని విజ్ఞతతో ఓటు వేస్తారని స్పష్టం చేశారు.ఆరుగ్యారంటీలు,420హామీలు అమలు కావాలంటే కారు గుర్తుకు ఓటు వేయాలని పిలుపునిచ్చారు.నందిమల్ల. అశోక్ జిల్లా మీడియా కన్వీనర్

## ఆదివారం జూబ్లీహిల్స్ అసెంబ్లీ ఎలక్షన్ ప్రచారం ముగింపు లో



తొలి సమయం, వనపర్తి, నవంబర్ 08ఎలక్షన్ లో భాగంగా శ్రీ సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఆదేశం మేరకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ సీరియల్ నెంబర్ 3 కారు గుర్తుకు మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని రహమత్ నగర్ ప్రజలను కోరడం జరిగింది.
అదేవిధంగా బూతు నెంబర్ 152 నుండి 160 వరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ విస్తృతంగా ప్రచారం చేయడం జరిగింది.
అదేవిధంగా ప్రజల నుంచి బిఆర్ఎస్ పట్ల అనూహ్య స్పందన వస్తుంది మీరు ధైర్యంగా ఉండాలని మీ వెంట మేమున్నామని కారు గుర్తుకు ఓటు వేసి మాగంటి సునీత గోపీనాథ్ ని గెలిపిస్తామని రెహమత్ నగర్ ప్రజలు చెప్పడం జరిగింది కావున వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు సూర్యవంశం ముని కుమార్, ఇమ్రాన్, సునీల్ వాల్మీకి, మంద రాము, హలీం,సయ్యద్ జాంగిర్,అనుపటి రాము, మరియు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

# జిల్లాలో సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవాలు



### జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు ఆధ్వర్యంలో కేక్ కటింగ్

తొలిసమయం, కొత్తగూడెం, నవంబర్ 09 : సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ప్రథమ వార్షికోత్సవాలను భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నెకంటి సంజీవరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 నవంబర్ 9న జాతీయ వ్యవస్థాపకులైన డాక్టర్ చంటి ముదిరాజ్ ఈ యొక్క సమాచార హక్కు చట్టం సాధన కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని తద్వారా ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం చూపే సదుద్దేశంతో పని చేస్తున్నట్టు తెలిపారు. జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో ప్రజలందరికీ సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తూ సభ్యులను చేర్చుకుంటూ ప్రజల హక్కుల పరిరక్షణ పారదర్శకత నిమిత్తం నిరంతరం కృషి చేస్తున్నారని, ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టం యొక్క హక్కు తెలుసుకొని పూర్తిస్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, యువతీ, యువకులు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో ఈ చట్టంపై అవగాహన కలిగించేందుకు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అభ్యుదయ కళాసేవా సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు మద్దెల శివకుమార్, బీసీ సంక్షేమ సంఘం మహిళా జిల్లా అధ్యక్షురాలు, మునీల రాజ్, అల్లిశంకర్, అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా సత్యనారాయణ, గాంధీ పదం చారిటబుల్ ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు చింతలచెరువు గిరీశం, వైద్య విద్వాన్ జోసఫ్, బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి ఆవాల శ్రీనివాస యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బంజార భవన్‌కు నిధుల మంజూరు పట్ల గిరిజనుల హర్షం

### ఎమ్మెల్యే కూనంనేనికి కృతజ్ఞతలు తెలిపిన జేఏసీ మహిళా కో-కన్వీనర్ బట్టు మంజుల

తొలిసమయం, భద్రాద్రి, నవంబర్ 09 : పాల్వంచలో బంజారా భవన్ నిర్మాణానికి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు 24 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయడం పట్ల భద్రాద్రి కొత్తగూడెం బంజారా సంఘాల జేఏసీ మహిళా కో-కన్వీనర్ బట్టు మంజుల హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు ఎమ్మెల్యే చూపిన చొరవకు బంజారాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. బంజార భవన్ నిర్మాణానికి నిధుల మంజూరుతో త్వరలోనే భవన నిర్మాణాన్ని పూర్తి చేసుకొంటామని, సేవాలాల్ జయంతి ఉత్సవాలను బంజార భవన్‌లో ఘనంగా నిర్వహించుకొంటామని తెలిపారు.



# శ్రీరంగాపూర్ మండలం శాలివాహన నూతన కమిటీ ఎన్నిక





తొలి సమయం శ్రీరంగాపూర్ నవంబర్ 9 వనపర్తి జిల్లా నుండి ప్రతినిధులు శాలివాహన కుల పెద్దలు బుద్ధారం నరసింహ. బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు. సుగురు రాములు. సుగురు రాము ఫోటో స్టూడియో వీరి ఆధ్వర్యంలో శ్రీరంగాపూర్ మండల శాలివాహన కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది వివిధ గ్రామాల శాలివాహన నాయకులు అందరూ కలిసి మండల కమిటీగా ఎన్నుకోవడం జరిగింది అలాగే ఈ కమిటీని శ్రీ రంగనాయక స్వామి వారి ప్రాంగణంలో కమిటీ నిర్ణయం చేయడం జరిగింది ఈ సంఘంలో కమిటీ మెంబర్స్ గా అధ్యక్షులు ఊరకొండ శేఖర్. శ్రీరంగాపూర్ గారిని నిర్ణయించడం జరిగింది ఉపాధ్యక్షులుగా.బొడ్డుపల్లి జానకి రాములు. కుమ్మరి ఈశ్వరయ్య. తాటిపాముల జన్ను సురేష్ శ్రీరంగాపూర్ నిర్ణయించడం జరిగింది అలాగే ప్రధాన కార్యదర్శిగా.బొడ్డుపల్లి బాలరాజు వెంకటాపూర్. నిర్ణయించడం జరిగింది. కోశాధికారి గా. కుమ్మరి గోవిందు తాటిపాముల కార్యదర్శులు.. గుణగంటి చంద్రశేఖర్. శ్రీరంగాపూర్ సుగురు వెంకటేష్. వెంకటాపూర్ బొడ్డుపల్లి చిన్నరాయుడు వెంకటాపూర్ నిర్ణయించడం జరిగింది

అలాగే. కార్యవర్గ సభ్యులుగా.. కుమ్మరి కార్తిక్ తాటిపాముల. సూర్యవంశం కురుమూర్తి శ్రీరంగాపూర్. సూర్యవంశం రాఘవేంద్ర వెంకటాపూర్. కుమ్మరి ఆంజనేయులు తాటిపాముల. సూర్యవంశం ప్రవీణ్ శ్రీరంగాపూర్. సూర్యవంశం వల్ల స్వామి. వెంకటాపూర్. కుమ్మరి చిన్న ఆంజనేయులు తాటిపాముల. సూర్యవంశం భాను. శ్రీరంగాపూర్ ప్రచార కార్యదర్శులుగా. బొడ్డుపల్లి సురేష్ వెంకటాపూర్. కుమ్మరి చారి తాటిపాముల. సూర్యవంశం శివమ్మ శ్రీరంగాపూర్. బొడ్డుపల్లి సంధ్య వెంకటాపూర్. కుమ్మరి గోవిందమ్మ తాటిపాముల. జన్ను రాములమ్మ శ్రీరంగాపూర్ గా నిర్ణయించడం జరిగింది అలాగే మండల యువజన నాయకులుగా సూర్యవంశం సురేష్ ల్యాబ్ ని నిర్ణయించడం జరిగింది . ఈ కమిటీ నిర్ణయం శాలివాహన కుల పెద్దల మరియు కమిటీ మెంబర్స్ ఆధ్వర్యంలో కమిటీ నిర్ణయం చేయడం జరిగింది.

## ప్రతిష్టాత్మక క్రీడా పాఠశాలకు ఎంపికైన సూగూరు విద్యార్థి



తొలి సమయం పెబ్బేరు నవంబర్ 9 పెబ్బేరుమండలంలోనిసూగూరు గ్రామానికి చెందిన జి. చతుర్వేదు %ం/శీ% జి.బాలరాజు స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో ప్రతిష్టాత్మక క్రీడా పాఠశాలలో అడ్మిషన్ల కోసం నిర్వహించిన టెస్టుల్లో ప్రతిభ కనబరిచి హనుమకొండ జిల్లాలో గల క్రీడా పాఠశాలకు ఎంపికవడం జరిగింది.ఈ ఎంపికకు వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సూగూర్ శివ ద్వారా తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనారెడ్డి వారు కూడా విద్యార్థి ప్రతిభను గుర్తించి సహకరించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థితల్లిదండ్రులు,గ్రామస్థులు, యువకులు వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ, విద్యార్థి చతుర్వేదు ను అభినందించడం జరిగింది.

## పెబ్బేరు మున్సిపల్ పరిధిలో 11వ వార్డులో బాకీ కార్డులు పంపిణీ చేసిన బి ఆర్ఎస్ నాయకులు





తొలి సమయం పెబ్బేరు నవంబర్ 9
పెబ్బేరు మున్సిపల్ పరిధిలోని 11 వ వార్డ్ లోని చిన్న చౌడేశ్వరి గుడి దగ్గర బాకీ కార్డులను పంపిణీ పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పంపిణీ చేసారు.

బిఆర్ఎస్ పెబ్బేరు పట్టణ అధ్యక్షులు వి దిలీప్ కుమార్ రెడ్డి పెబ్బేర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల కర్రె స్వామి మాట్లాడుతూ మహిళలకు మహాలక్ష్మి పథకం ద్వారా 5500,వృద్ధులకువికలాంగులకుఫించన్లద్వారా44000,రైతులకు రైతు భరోసా ద్వారా 76000,నిరుద్యోగులకు 2లక్షల ఉద్యోగాలు,విద్యార్థులకు విద్యా భరోసా , విద్యార్థినులకు స్కూటీలు,కళ్యాణ లక్ష్మీ ద్వారా తులం బంగారం,రైతు కూలీలకు, ఉపాధి కూలీలకు రైతు భరోసా వంటివి బకాయి పడ్డారని ప్రజలు ఈ బాకీ కార్డు చూయించి కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని పిలుపునిచ్చారు.ఇట్టి కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మేకల కర్రె స్వామి మాజీ కౌన్సిలర్ చిన్న ఎల్లారెడ్డి గోపి బాబు రామకృష్ణ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ విశ్వరూపం హరిశంకర్ నాయుడు మజీద్ శేఖర్ గౌడు సొప్పరి బీచ్పల్లి మేకల ఎల్లయ్య వేణు సహదేవుడు ఎద్దుల సాయినాథ్ శాంతన్న మన్నెం వేణు సంబురాము గోవర్ధన్ రెడ్డి నాగిరెడ్డి నరేష్ శ్రీనివాస్ శ్రీనివాస్ రెడ్డి వీరస్వామి నాయుడు రఘు బసవరాజు గౌడ్ శేఖర్ ఆచారి కే బాలస్వామి కథలు గణేష్ వేణు రాజు బాలరాజు భారతి భగవంతు సాయన్న తదితరులు పాల్గొనడం జరిగింది.

## మండలంలో సిపిఐ శతాబ్ది ఉత్సవాలు భహిరంగ సభను జయప్రదం చేయాలని విస్తృత ప్రచారం



తొలి సమయం, ఇల్లందునవంబర్, 09.సిపిఐ శతబ్ది ఉత్సవాలముగింపు బహిరంగ సభ ప్రదర్శన జయప్రదం చేయాలని జిల్లాకార్యవర్గసభ్యులు బంధం నాగయ్య మండలకార్యదర్శిబొప్పిశెట్టి సత్యనారాయణ పిలుపు నిచ్చారు ఉమ్మడి ఖమ్మంజిల్లా లోనే మేజర్ గ్రామపంచాయతీ అయిన సుది మల్ల గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ సిపిఐ సీనియర్ కామ్రేడ్ కాయం పాపయ్యా ని గౌరవప్రదంగా కలిసి ఆయన యోగక్షేమాలు తెలుసుకొని శతాబ్ది ఉత్సవాల వేడుకల గురించి వివరించారు తర్వాత ఆ ప్రాంతంలోని కార్యకర్తలను పార్టీ సానుభూతిపరులను కలిసి డిసెంబర్ 26న ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు తరలిరావాలని పిలుపునిచ్చారు రైతులను వ్యాపార వర్గాలను కలిసి విరాళాలు స్వీకరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఇల్లందు మండల కార్యవర్గ సభ్యులు మంచాల వెంకటేశ్వర్లు ఆలం రాఘవేంద్రరావు జక్కుల కనకయ్య, కోటిలింగం, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ గెలుపుకు వారధి.

తొలి సమయం, వనపర్తి, నవంబర్ 08డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డితెలంగాణ రాష్ట్ర ఏఐసిసి అధ్యక్షుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా మధురనగర్ లోని ఇంజనీర్స్ కాలనీలోకాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా ఐటి మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారు, ఏఐసీసీ పరిశీలకులు కుసుమ కుమార్ గారు,తెలంగాణ రాష్ట్ర ఏఐపిసి అధ్యక్షులు డాక్టర్ జిల్లెల ఆదిత్య రెడ్డి పాల్గొన్నారు.ఆదిత్య రెడ్డి మాట్లాడుతూ,ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అమలు చేసిన సంక్షేమాలను ప్రజలకు వివరిస్తూ నవీన్ యాదవ్ గెలుపుకు కృషి చేయాలని అన్నారు.ఎన్నికల ప్రచారం త్వరలో ముగుస్తాయి కాబట్టి చివరి రెండు రోజులు కాంగ్రెస్ పార్టీ గెలుపుకు చాలా కీలకం కావున బూత్ ఇన్చార్జీలు చాలా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ప్రతిపక్ష పార్టీ సిట్టింగ్ స్థానం గెలుచుకోవాలనే లక్ష్యంతో ప్రజలను ప్రలోభాలకు గురి చేస్తారు కాబట్టి స్థానిక నాయకత్వం జాగ్రత్తతో ఇన్చార్జిలకు తెలియజేయాలని తెలిపారు.మధుర నగర్, వెంగళరావు నగర్ లో మేము చేసిన ప్రచారానికి మంచి స్పందన వచ్చిందని ఇక్కడ నవీన్ యాదవ్ గారికి భారీ మెజార్టీ వస్తుందని ఆదిత్య రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నందిమల్ల యాదయ్య, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేంద్రప్రసాద్ యాదవ్, వనపర్తి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చీర్ల జనార్ధన్, వనపర్తి జిల్లా కోర్ట్ ప్లీడర్ కిరణ్ కుమార్,వనపర్తి జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షుడు రోహిత్, వనపర్తి పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ కదిరే రాములు యాదవ్ ,వనపర్తి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ, పెద్దమందడి మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెంటన్న యాదవ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మెంటే పల్లి రాములు, ఎంట్లరవి, కోళ్ల వెంకటేష్, శాంతన్న, సురేష్ ,పాండురవ్, రమేష్ ,రాంజీ నాయక్, ఏఐసీసీ విభాగ నాయకులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు..



## పార్టీలకతీతంగా యాదవ బిడ్డ నవీన్ యాదవ్ ను గెలిపిద్దాం.

### ప్రచారంలో గొర్ల యశ్వంత్, మేకల మల్లి బాబు యాదవ్.

తొలి సమయం, ఇల్లందునవంబర్, 09. సామాజిక సేవా కార్యక్రమాలతో ప్రజలకు దగ్గరైన ప్రజల మనిషి నవీన్ యాదవ్ ను గెలిపించుకొని జూబ్లీహిల్స్ ను అభివృద్ధి చేసుకోవాల్సిందిగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశించి అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర యువజన అధ్యక్షులు గొర్ల యశ్వంత్, ఖమ్మం జిల్లా డీసీసీబీ డైరెక్టర్, , అఖిల భారత యాదవ మహాసభ ఖమ్మం జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్,
బద్దు ల ప్రశాంత్ యాదవ్, అఖిలభారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షులు సిద్దిరాజు యాదవ్ పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉపఎన్నిక ప్రచార పర్వం ఈరోజు తో ముగియనుండగా పార్టీల సమీకరణాలు మారిపోతున్నాయి. గత ప్రభుత్వం బి ఆర్ఎస్ చేసిన తప్పిదాల వల్ల సిట్టింగ్ సీటును కోల్పోయే అవకాశం ఉందని సర్వేలు చెబుతున్నాయి. బీసీ ఎస్సీ ఎస్టీ లు ముఖ్యంగా మైనారిటీలు వ్యక్తిగతంగా నవీన్ యాదవ్ కు అండగా నిలుస్తున్నారు. బీసీల సంఘాలు ముఖ్యంగా అఖిల భారత యాదవ మహాసభ పూర్తిస్థాయిలో మద్దతు



ప్రకటించడం జరిగింది. ఈ నేపథ్యంలో ఆదివారం నాడు హైదరాబాదులోని జూబ్లీహిల్స్ నియోజకవర్గం నకు సంబంధించిన బోరబండ ఎర్రగడ్డ, కృష్ణానగర్, రెహమత్ నగర్ లో యాదవ ముఖ్యులతో కలిసి ఇంటింటికి వెళ్లి మరియు ఫుట్ పాత్ పై ఉండే కిరాణం షాపులకు దుకాణాలకు వెళ్లి ప్రచారం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అఖిలభారత యాదవ మహాసభ అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్ ఆదేశానుసరం నాయకులు మాట్లాడుతూ
బి ఆర్ఎస్ బిజెపి పార్టీల అభ్యర్థులు ఎలాగూ ఓడిపోక తప్పదని, వారికి తెలిసిపోయిందని, 15 సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉన్న మాగంటి గోపీనాథ్ నియోజకవర్గానికి ఏమి చేసింది లేదని ఒక బీసీ, యాదవ బిడ్డ నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలుపు ఖాయమైందని, మంత్రివర్గంలో స్థానం ఖరారు అవుతుందని ప్రజలంతా బ్రహ్మరథం పడుతున్నారని తెలిపారు జీర్ణించుకోలేక ప్రతిపక్షాల వారు వారి అభ్యర్థులను నమ్మించడానికి, ఓటర్లను మచ్చిక చేసుకోవడానికి అసత్య ఆరోపణలతో, వ్యక్తిగత దూషణలతో ప్రచారం చేయడం వెనక బీసీలపై ఎంత కపట ప్రేమ చూపిస్తున్నారనేది తెలిసిపోయింది. అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి ఇంకా బలం పెరిగిపోయిందని, భవిష్యత్తులో తమ ఉనికికి ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని భావిస్తున్న ప్రతిపక్షాల పార్టీ వారికి బుద్ధి వచ్చేలా బడుగు బలహీన వర్గాల వారు హస్తం గుర్తుకు ఓటు వేసి నవీన్ యాదవ్ ను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జనగాం జిల్లా అధ్యక్షులు సిద్దిరాజు యాదవ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, నక్క ఉమేష్, కార్పొరేటర్ జక్కుల రవీందర్, ఓ బి సి ఖమ్మం జిల్లా అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం యాదవ్, నర్సింగ రవి యాదవ్ దేగల రాజు యాదవ్, బట్ట నాగరాజు రాచబంటి నరసింహారావు, లక్ష్మణరావు రేళ్ళ పద్మ చరబోయిన వనజ, గజేందర్ యాదవ్ వేల్పుల కుమార్ యాదవ్ చక్రధర్ యాదవ్, కదారి శివ మేకల గణేష్ యాదవ్, గజ్జి సూరిబాబు యాదవ్, బీసీ సంఘాల నాయకులు, మరియు తదితరులు,పాల్గొన్నారు.

## పార్టీ విస్తరణకు భాగం కేశవరావు చేసిన సేవలు చిరస్మరణీయం

### సంతాప సభలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

సుజాతనగర్ తొలి సమయం నవంబర్ 09పేద అణగారిన వర్గాల అభ్యున్నతికోసం జీవితాంతం కృషి చేసిన అమరుల ఆశయాలను సాకారం చేసే బాధ్యత నేటి పార్టీ నాయకులు కార్యకర్తల పైనే ఉందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు సిపిఐ ఏఐకేఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సీనియర్ నాయకులు భాగం కేశవరావు సంతాప సభ ఆదివారం సుజాతనగర్ మండలంలోని కొత్త అంజనాపురం గ్రామంలో జరిగింది భాగం కేశవరావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించిన అనంతరం నిర్వహించిన సంతాపసభలో కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సుజాతనగర్ పరిసర ప్రాంతాల్లో పార్టీని బలోపేతం చేయడంలో కేశవరావు కీలక పాత్ర పోషించారని పేర్కొన్నారు ప్రజా రైతు ఉద్యమాల నిర్మాణంలో ఆయన ముందుండి పోరాటాలు చేపట్టి సమస్యల పరిష్కారానికై శక్తివంచన లేకుండా కృషి చేశారని గుర్తుచేశారు ఉమ్మడి ఖమ్మం జిల్లా




స్థాయి నాయకునిగా ప్రతి ప్రజా పోరాటానికి నేతృత్వం వహించిన నిస్వార్థ నాయకుడిగా ఆయన ప్రజల్లో విశ్వాసం నింపారని కూనంనేని అన్నారు. కేశవరావు నమ్మిన సిద్ధాంతాలు ఆశయాలు, పోరాట ధోరణి నేటి తరానికి దారిదీపమై నిలిచేలా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిదేనని పిలుపునిచ్చారు కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా జిల్లా కార్యవర్గ సభ్యులు భూక్యా దస్రు మండల కార్యదర్శి కొమారి హన్మంతరావు జిల్లా సమితి సభ్యులు జక్కుల రాములు, తాళ్లూరి పాపారావు, భాగం కృష్ణ, నాగయ్య, కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి జగన్ మండే హన్మంతరావు భాగం మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో పోలీసులు తనిఖీలు.





తొలి సమయం, ఇల్లందునవంబర్, 09.ఇల్లందు పట్టణంలో ఆదివారం పోలీసులు విస్తృతంగా వాహనాల తనిఖీలను చేపట్టారు. పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద అనుమానిత వాహనాలను నిలుపుదల చేసి క్షుణ్ణంగా పరిశీలించారు. ముఖ్యంగా ఇటీవల కాలంలో గంజాయి రవాణా జోరుగా జరుగుతున్న సమాచారంతో, వాహనాల తనికిలను పటిష్టం చేశారు. వాహనాన్ని పరిశీలించడంతో పాటుగా వాహనాల ధ్రువీకరణ పత్రాలు, లైసెన్సులు, తనకి చేస్తున్నారు. అనుమానితులను విచారించి పంపిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్సై సూర్యం మాట్లాడుతూ జిల్లా ఎస్పీ ఆదేశాల ప్రకారం డి.ఎస్.పి ,సిఐ సూచనల మేరకు వాహనాల తనకిలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. తనిఖీలలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిమ్మ పూత దశలో పాటించవలసిన మెళకువలు.!





భారతదేశంలో పండ్ల తోటల సాగులో మామిడి, అరటి తరువాత నిమ్మజాతి పంటలు మూడవ స్థానంలో ఉన్నాయి. తెలుగు రాష్ట్రాల్లో నిమ్మ తోటలు ఎక్కువ విస్తీర్ణంలో సాగవుతున్నాయి. ఈ తోటల్లో మొక్కలకు నీటిని ఎప్పుడు పడితే అప్పుడు అందించడం వల్ల సరైన సమయంలో చెట్లు పూతకు రావడం లేదు అంతేకాకుండా పూతదశలో సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే పండ్లు సరైన రంగు లేకుండా పక్వానికి రాకుండా అవుతుంది.

కాబట్టి రైతులు అధిక దిగుబడిని సాధించడానికి పూత దశలో కొన్ని ముఖ్యమైన యాజమాన్య పద్ధతులను చేపట్టాలి.

సహజంగా నిమ్మజాతి మొక్కలు సంవత్సరం పొడువున పూతను అందిస్తాయి. కానీ అల చేయటం వలన రైతులకు సరైన దిగుబడులు అందవు. కావున ఒక సీజన్ లో మాత్రమే అధిక దిగుబడులను పొందుట కొరకు మొక్కలో ఒత్తిడి పెంచి పూతను తీసుకురావాల్సిన అవసరం వుంది. తెలుగు రాష్ట్రాల్లో నిమ్మజాతి మొక్కలు మూడు కాలాల్లో పూతకు వస్తాయి. జనవరి – ఫిబ్రవరి (అంబె బహార్ ) జూన్ (మ్రిగ్ బహార్) మరియు అక్టోబర్ (హస్త బహార్) లో పూతకు వస్తాయి. పూత బాగా రావడానికి బహార్ ట్రీట్ మెంట్ రైతులకు ఉపయోగపడుతుంది. కావున జనవరి– ఫిబ్రవరి లో ఎక్కువ పూత కోసం నవంబర్– డిసెంబర్ మాసంలో మొక్కలను నీటి ఎద్దడికి గురి చేయాలి. ఇందుకుగాను నీటి తడులను తగ్గించి డిసెంబర్ మాసంలో పూర్తిగా నీటిని ఆపివేయటం వలన ఆకులు రాలిపోయి పెరుగుదల నియంత్రిస్తుంది. దీని వల్ల చెట్టు నిద్రావస్థలోకి వెళ్లి ఆ తర్వాత అనుకూల పరిస్థితులు వచ్చినపుడు ఎన్నుకున్న సీజన్ బట్టి పిందెలు వస్తుంటాయి. ఆ తరువాత డిసెంబర్ చివరిలో పాదులు చేసి, మట్టి 10 సెం.మీ లోతులో గుల్ల చేసి, 30 కిలోల పశువుల ఎరువు, 500 గ్రా 20:20:0:13, 500 గ్రా యూరియా, 400 గ్రా మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ను అందించి నీరు కట్టిన యెడల పూత బాగా వస్తుంది. వేసవిలో అధిక దిగుబడులను పొందడానికి జూన్ లో 50 పి.పి.యం జిబ్బరెల్లిక్ ఆమ్లాన్ని సెప్టెంబర్ లో 1000 పి.పి.యం సైకోసెల్ ద్రావణాన్ని ఆ తర్వాత అక్టోబర్ మాసంలో పొటాషియం నైట్రేట్ ద్రావణాన్ని (10 గ్రా/లీ) పిచికారి చేయాలి. ఇగురు వచ్చిన 10 –15 రోజులకు సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని జింక్ సల్ఫేట్ 5 గ్రా. మాంగనీస్2 గ్రా, మెగ్నీషియం సల్ఫేట్ 2 గ్రా, ఫెర్రస్ సల్ఫేట్ 2 గ్రా, కాపర్ సల్ఫేట్ 3 గ్రా. బోరాక్స్ 1 గ్రా, యూరియా 10 గ్రా, చొప్పున లీటర్ నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి. ఇలా చేయడం వలన పల్లాకు వ్యాధిని నివారించవచ్చును.

పిందె బఠాణి సైజులో ఉన్నప్పుడు 1 మి.లీ ప్లానోఫిక్స్ 4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. కాయ పెరిగే దశలో 2 కిలోల వేపపిండి, 300 గ్రా. యూరియా, 350 గ్రా మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను చెట్టు ఒక్కింటికి వేసి నీటిని అందించాలి. నిమ్మ కాయ గోలీకాయ పరిమాణంలో ఉన్నప్పుడు మంకు ఆశించకుండా నీటిలో కరిగే గంధకం 3 గ్రా. లీ . లేదా ప్రొపర్ గైట్ 2 మి.లీ . లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. ఈ విధంగా పూత దశలో తగిన జాగ్రతలు తీసుకోవడం వల్ల రైతులు మంచి దిగుబడిని పొందవచ్చు.

# పెరుగుతున్న గోధుమల ధరలని నియంత్రించడని ప్రభుత్వం కొత్త ప్రయత్నాలు..



మన దేశంలో గోధుమ పంట ఎక్కువ శాతం రైతులు సాగు చేస్తున్నారు. ఈ సంవత్సరం ఎక్కువ వర్షాల కారణంగా పంట దిగుబడి, నాణ్యత తగ్గడంతో ప్రస్తుతం మన దేశంలో గోధుమల ధర పెరుగుతుంది. గత మూడు నెలల క్రితం ధర తక్కువగా ఉండటంతో, ఎక్కువ శాతం రైతులు తాము పండించిన పంటని అమ్మకుండా నిల్వ ఉంచారు. ప్రభుత్వం కూడా రైతులకి సహాయం చేయడానికి నిల్వ పరిమితి 3000 టన్నులకి పెంచారు.

ప్రస్తుతం గోధుమ ధర పెరగడంతో రైతులు తమ పంటని అమ్ముకోవడానికి ఆసక్తి చూపిస్తున్నారు. ఈ ధరల పెరగడాన్ని నియంత్రించడానికి ప్రభుత్వం గోధుమల నిల్వ పరిమితిని తగ్గిస్తుంది. ప్రభుత్వం గోధుమల వ్యాపారులు, రైతుల కోసం గోధుమల నిల్వ పరిమితిని 2000 టన్నుల నుంచి 3000 టన్నుల వరకు ఈ సంవత్సరం జూన్ నెలలో పెంచారు.

కానీ ప్రస్తుతం పెరుగుతున్న ధరలు చూసి ప్రభుత్వం మళ్ళీ ఈ నిల్వ పరిమితిని 2000 టన్నులకి తగ్గించింది. దీని వల్ల వ్యాపారాలు, రైతులు, సామాన్యులు నష్టపోకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం గోధుమలు ఒక క్వింటాల్ ధర 2550 రూపాయలు ఉంది. మన దేశంలో గోధుమ పంట లభ్యత తగ్గడంతో రష్యా దేశం నుంచి దిగుమతి చేస్తున్నారు. గోధుమల నిల్వ సంస్థలు, గోధుమ స్టాక్ వ్యాపారాలు వారి దగ్గర ఉన్న నిల్వ శాతాన్ని ప్రతి రోజు ఈ పోర్టల్ లో నమోదు చేయాలి అని ప్రభుత్వం నిర్మాణం తీసుకుంది. ప్రతి శుక్రవారం ఈ పోర్టల్ సమాచారాన్ని నిత్యావసర వస్తువుల చట్టం తనిఖీ చేసి వ్యాపారుల పై చర్యలు తీసుకుంటారు. వ్యాపారాలు వారి పరిమితి కంటే ఎక్కువ స్టాక్ నిల్వ చేస్తే ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంటారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం స్టాక్ పరిమితిని పర్యవేక్షిస్తూనే ఉంటుంది. ధరలను నియంత్రించేందుకు, మార్కెట్‌లో అందుబాటులో ఉండేలా ఎక్కువ పరిశీలిస్తామని ప్రభుత్వం తెలిపింది.

# పనస పండు మరియు విత్తనాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు



పనస పండు పరిపక్వం చెందినప్పుడు ప్రజలు దీనిని తింటారు. అయినప్పటికీ పండు యొక్క తీపి గుజ్జును దాని అత్యంత పాడైపోయే స్వభావం వలన ఎక్కువ కాలం నిల్వ ఉంచలేరు. అందువల్ల, ప్రతి సంవత్సరం పండు పండిపోయిన తర్వాత అత్యధిక నష్టం వాటిల్లుతుంది.

ప్రస్తుతం, వివిధ ప్రభుత్వ పరిశోధనా కేంద్రాలు పనస నుండి విలువ ఆధారిత ఉత్పత్తుల ఉత్పత్తి ప్రోటోకాల్‌ను ప్రామాణీకరించడానికి ప్రయత్నిస్తున్నాయి. ఇవన్నీ ప్రమాణం ప్రకారం ఉంటాయి. అందువల్ల వ్యవస్థాపకులు పనస నుండి విలువ ఆధారిత ఉత్పత్తులను ఉత్పత్తి చేయడానికి చిన్న–స్థాయి ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్‌ను ప్రారంభించవచ్చు.

**పనసతో విలువ ఆధారిత ఉత్పత్తులు :**దపనస తొనలు, విత్తనాలను ఉపయోగించి వివిధ విలువ ఆధారిత ఉత్పత్తులు తయారు చేయవచ్చును. అందులో ముఖ్యంగా పనస పచ్చడి, పనస అప్పడాలు, పనస చిప్స్, జామ్, స్క్వాష్, గుజ్జు, హల్వా, భజ్జీ,తొనల పొడి, చాక్లెట్స్, పనస తాండ్ర మొదలుగు వస్తువులు తయారు చేసే విధానం గురుంచి తెలుసుకుందాం.

**1. పనస పచ్చడి :**


**కావాల్సిన పదార్థాలు :**

పనస పండు (సగం పక్వానికి వచ్చింది)– 1 కిలో
వెల్లుల్లి – 100 గ్రా.
అల్లం – 100 గ్రా.
పచ్చిమిర్చి – 100 గ్రా.
శనగపిండి / శెనగపిండి – 50 గ్రా.
ఎండుమిర్చి – 2 టేబుల్ స్పూన్లు
ధనియాల పొడి – 1 టీ స్పూను
కరివేపాకు – 2–3 రెబ్బలు
నూనె – 1/2 లీటరు
వెనిగర్ – 200 మి.లీ
ఆవాలు పొడి – 2 టీస్పూన్లు
జీలకర్ర – 1 టేబుల్ స్పూన్
మెంతులు – 1 టేబుల్ స్పూన్
ఉప్పు – రుచికి తగినంత
పంచదార – రుచికి తగినంత.

పూర్తిగా పరిపక్వత చెందని పనస పండును ఎంచుకొని. ఆకుపచ్చని (బాహ్య రిండ్) తొలగించాలి, తర్వాత పనస పండును విత్తనాలతో పాటు పెద్ద ముక్కలుగా కట్ చేసుకోవాలి. పనస ముక్కలను మరుగుతున్న నీటిలో మెత్తబడే వరకు ఉడికించాలి. పనస ముక్కలను వడకట్టి, వాటి పైన ఉప్పు చల్లి,ఒక ప్లేట్ లో ఆరబెట్టి పక్కన పెట్టి చల్లార్చుకోవాలి. బాణలిలో 2–3 టీస్పూన్ల నూనె వేడి చేసి అందులో ఆవాలు, సోంపు, మెంతులు, వేయించాలి. వేయించిన మసాలా దినుసులను చల్లార్చి మెత్తగా పొడి చేసుకోవాలి. వెడల్పాటి బాణిలో నూనె వేడిచేసి పసుపు, కారం, ఇంగువ వేసి వేయించాలి. స్టవ్ ఆఫ్ చేసి పైన గ్రైండ్ చేసిన మిశ్రమాన్ని వేయాలి. నూనె చల్లారిన తర్వాత, ఎండిన పనస ముక్కలు వేసి, తరువాత వెనిగర్ వేసి బాగా మిక్స్ చేసి శుభ్రమైన డ్రై స్టెరిలైజ్డ్ బాటిల్‌లో భద్రపరుచుకోవాలి.

# కొర్ర సాగు మేల్కైన యాజమాన్య పద్ధతులు.!

చిరుధాన్యపు పంటలలో కొర్ర ప్రధానమైనది మరియు నేటి జీవన శైలిలో పౌష్టికాహారంలో ముఖ్య పాత్రను పోషిస్తుంది. ప్రస్తుతం మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో వర్షాధార మెట్టసాగుకు అనుకూలమైన పంట. కొర్ర సాగు వల్ల రైతుకు ఆహార, పోషక మరియు ఆదాయ భద్రతతో పాటు పర్యావరణ సంరక్షణ మరియు వినియోగదారునికి ఆరోగ్య భద్రత కూడా సమకూరుతుంది. రెండు తెలుగు రాష్ట్రాలు కొర్రసాగు చేయడంలో ముందంజలో ఉన్నప్పటకీ సరాసరి సగటు దిగుబడి తక్కువగా ఉంది. కావున స్థానికంగా ఉపయోగిస్తున్న సాధారణ రకాలకు బదులుగా నూతన వంగడాలను మరియు మెట్టసాగులో మంచి మెళకువలు పాటిస్తే కొర్రలో అధిక దిగుబడులను మరియు నిఖర ఆదాయం పొందవచ్చు.



**నేలలు :** తేలిక నుండి మధ్యరకం నేలలు బాగా అనుకూలమైనవి. మురుగు నీటి పారుదల సౌకర్యం గల నల్లరేగడి నేలలు కూడా అనుకూలం.

**నేలల తయారీ :** నేలను 2–3 సార్లు మెత్తగా దుక్కి చేసి చదును చేసుకొని విత్తటానికి నేలను సిద్ధం చేసుకోవాలి.

**విత్తే సమయం :** సాధారణంగా కొర్రను వర్షధారపు పంటగా జూన్, జూలై మాసంలో విత్తుకోవచ్చు. కాని ఖరీఫ్ వర్షాలు ఆలస్యంగా కురిసినప్పుడు కొర్ర ఒక ప్రత్యామ్నాయ పంటగా ఆగష్టు రెండవ పక్షంలో కూడా విత్తుకొని మంచి దిగుబడులు పొందవచ్చు. వేసవి పంటగా అయితే జనవరి మాసంలో విత్తుకోవచ్చు.

**విత్తన మోతాదు :** సరాసరి ఒక ఎకరాకు వరుసల్లో నాటడానికి 2 కిలోల విత్తనము మరియు వెదజల్లుటకు 4–7 కిలోల విత్తనము సరిపోతుంది. విత్తనం చల్లిన తరువాత బల్లతోగాని, చెట్టుకొమ్మతోగాని, నేలను చదును చేయాలి. లేనిచో విత్తనానికి తగినంత తేమ లభించక మొలకశాతం తగ్గుతుంది.

**విత్తన శుద్ధి :** కిలో విత్తనానికి 3 గ్రా. థైరామ్ లేదా మాంకోజెబ్ లేదా 2 గ్రా. ట్రైసైక్లోజోల్‌తో విత్తనశుద్ధి చేసుకొన్నట్లయితే విత్తనాల ద్వారా సంక్రమించే శిలీంద్రాలు రాకుండా కాపాడుకోవచ్చు మరియు లేత దశలో మొక్కలను తెగులు బారినుండి కాపాడుకోవచ్చు.

**విత్తే పద్ధతి :** వరుసలకు మధ్య 22.5 సెం.మీ., మొక్కల మధ్య 7.5 సెం.మీ. దూరం ఉండేటట్లు సుమారు 2.0 సెం.మీ. లోతులో విత్తనం గొర్రుతో విత్తుకోవాలి. లోతులో పడిన విత్తనం మొలకెత్తకుండా కుళ్ళి చనిపోతుంది. అవసరం మేరకు విత్తిన రెండు వారాల లోపు ఒత్తు మొక్కలను తీసి, లేనిచోట నాటుకోవాలి. ఎకరాకు 2 లక్షల 37 వేల మొక్కలు ఉండేటట్లు చూసుకోవాలి.

పనస పండు మరియు విత్తనాలతో విలువ ఆధారిత ఉత్పత్తులు

**ఎరువులు :** ఎకరాకు 4 టన్నుల పశువుల ఎరువు వేసి ఆఖరి దుక్కిలో కలియదున్నాలి. ఎకరానికి 50 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఆఖరి దుక్కిలో వేయాలి. అలాగే 16 కిలోల యూరియాను విత్తనాలను విత్తే సమయంలో, 36 కిలోల యూరియాను 25–30 రోజుల తరువాత వేసినచో పంటకు కావలసిన నత్రజని, భాస్వరము అందుతాయి.

**అంతర పంటలు :**

**కొర్ర :కంది/సోయాచిక్కుడు– 5:1, కొర్ర : వేరుశనగ–2:1 నిష్పత్తి.**

**కలుపు నివారణ, అంతర కృషి :** విత్తిన రెండు వారాల లోపుగా ఒత్తు మొక్కలను తీసివేయాలి. విత్తిన 30 రోజుల వరకు పంట పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూడాలి లేదా ఐసోప్రోటూరోన్ 400 గ్రాములను 200 లీటరు నీటికి కలిపి విత్తిన వెంటనే లేదా 2 రోజుల లోపల తడిపై పిచికారి చేయాలి.

**నీటి యాజమాన్యం :** కొర్ర వర్షాధారపు పంట అయినప్పటికీ, బెట్ట సమయంలో / వేసవి సాగులో 2–3 తేలికపాటి తడులు ఇవ్వాలి, పంట పిలకలు వేసే దశలో (విత్తిన 30–35 రోజుల తరువాత) గింజ గట్టిపడే దశలో (విత్తిన 55–60 రోజులలో) నీటి తడి ఇచ్చినప్పుడు అధిక దిగుబడులు సాధించవచ్చు.

**సస్యరక్షణ :** కాండం తొలుచు పురుగు : ఈ పురుగు కాండాన్ని తొలచటం వలన మొక్కలు సరిగా ఎదగక చనిపోతాయి. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు ఎకరానికి 8 కిలోలు చొప్పున నీటి తడి ముందు వేసినచో మంచి ఫలితం ఉంటుంది. లేదా థయోడికార్బ్ 1 గ్రా. లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 18.5% ఎస్.సి. 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**ఆర్మీ వార్మ్ :** దీని లద్దె పురుగులు మొక్కలు పెరిగే దశలో ఆకులను, వెన్నులను కొరికి తినివేస్తాయి. దీని నివారణకు ఇమామెక్టిన్ బెంజోయేట్ 5% ఎస్.జి. 0.4 గ్రా. లేదా స్పైనోసాడ్ 45% ఎస్.సి. 0.3 మి.లీ. లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 18.5% ఎస్.సి. 0.3 మి.లీ. లేదా సైనిటోరమ్ 11.7% ఎస్.సి. 0.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

**తుప్పు తెగులు :** ఈ తెగులు ఒక రకమైన శిలీంధ్రం వలన కలుగుతుంది. ఆకుల రెండు వైపులా గోధుమ రంగు కలిగిన చిన్న, చిన్న ఉబ్బెత్తు మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చలు ఆకుతొడిమ మరియు కాండం మీద కూడా ఏర్పడతాయి. ఈ మచ్చలు ఎక్కువైన ఎడల ఆకులు ఎండిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 2.5 గ్రా. మాంకోజెట్ కలిపి పైరు పై తెగులు కనిపించిన వెంటనే పిచికారి చేయాలి.

**అగ్గి తెగులు :** ఎదిగిన మొక్కల ఆకులపై నూలు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి, ఇవి ఆకులు అంతటా వ్యాపించి ఆకులు ఎండి రాలిపోతాయి. కంకి కాడపై మచ్చలు ఏర్పడినప్పుడు కాడ విరిగి, కంకిలో తాలు గింజలు ఏర్పడతాయి. దీని నివారణకు కాప్టాన్ లేక థైరామ్ (3 గ్రా./ కిలో విత్తనాలకు) కలిపి విత్తనశుద్ధి చేయాలి లీటరు. నీటికి కార్బెండిజమ్ 1 గ్రా. లేదా ట్రైసైక్లోజోల్ 0.6 గ్రా./లీటరు లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి వారం రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేయాలి.

**వెర్రికంకి తెగులు :** తేమతో కూడిన వాతావరణంలో ఆకుల అడుగువైపున బూజులాంటి శిలీంధ్రం పెరుగుదల కనిపిస్తుంది. అట్టి ఆకులు ఎండి పీలికలుగా కనిపిస్తాయి. మొవ్వులోని ఆకులు సరిగా విచ్చుకోవు. మొక్క నుండి బయటకు వచ్చిన కంకులు గింజల ప్రదేశంలో ఆకుపచ్చని ఆకుల మాదిరిగా మారి కనిపిస్తాయి. దీని నివారణకు 3 గ్రా. థైరామ్ లేదా 3 గ్రా. కాప్టాన్ లేదా 3 గ్రా. మెటలాక్సిల్ కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయాలి. మెటలాక్సిల్ 1 గ్రా. లేదా మాంకోజెబ్ 2.5 గ్రా. లీటరు నీటికి కలిపి పంటపై పిచికారి చేయాలి.

**పంట కోత, నూర్పిడి మరియు నిల్వ చేయటం :** పంట కోతకు వచ్చినప్పుడు కంకులలోని గింజ క్రింది భాగమును గమనించినట్లయితే ఒక చిన్న చుక్క కనిపిస్తుంది. మొక్కలలోని అధిక భాగం ఆకులు పసుపు వర్ణంలోకి మారి ఎండిపోయినట్లు కనిపిస్తుంది. కంకులను కోసి వేసిన ఒక వారం తర్వాత ఎండు మొక్కలను లేదా కట్టెను కోసి కుప్ప వేసుకొని పశుగ్రాసంగా వాడుకోవచ్చు. పంట కోసిన తర్వాత కొర్ర కంకులను 4–5 రోజులు ఆరబెట్టి గింజలను కంకుల నుంచి నూర్పిడి చేసే యంత్రం ద్వారా లేదా కర్రలతో కొట్టి గాని లేదా పశువులు/ ట్రాక్టరు నడపడం ద్వారా గాని గింజలను వేరే చేస్తారు. తర్వాత తూర్పార పట్టి గింజలను, పొట్టు, దుమ్ము, మట్టి వంటివి లేకుండా శుభ్రపరచాలి. ఈవిధంగా వచ్చిన ధాన్యం దీర్ఘకాలికంగా (6 నెలలు పైగా) నిల్వ చేసుకోవాలంటే గింజలోని తేమను 13–14 శాతం వచ్చే వరకు ఎండబెట్టిన తర్వాత గోనె సంచులలో నిల్వ చేసుకోవాలి.

# వర్షాభావ పరిస్థితుల్లో వివిధ పంటల్లో చేపట్టవలసిన మెల్కైన యాజమాన్య పద్ధతులు.!



తెలంగాణలో ఆగస్టులో దాదాపుగా అన్ని జిల్లాల్లో సాధారణ వర్షపాతంలో 50 శాతం పైగా లోటు వర్షపాతం నమోదయ్యింది. కావున ప్రస్తుతం వర్షాభావ పరిస్థితులు ఏర్పడ్డాయి. ప్రస్తుతం రాష్ట్రంలో బెట్ట, పొడి వాతావరణ పరిస్థితులు ఏర్పడడం వల్ల వివిధ పంటల్లో చీడ పీడలు మరియు తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది అదే విధంగా పూత, కాత దశలో ఉన్న పత్తి, మొక్కజొన్న మరియు శాఖీయ పెరుగుదశలో ఉన్న ఇతర వ్యవసాయ పంటల దిగుబడులపై కూడా ప్రభావం చూపే అవకాశం ఉన్నందున రైతులు కొన్ని మెళకువలు పాటించాలి.

**రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :** మంచి దిగుబడులు రావడానికి పూత మరియు కాత దశలు కీలకం కావున పూత దశలో ఉన్న ప్రత్తి మరియు మొక్కజొన్నపంటలకి నీటి వసతి ఉన్న రైతులు నీటిని పొదుపుగా వాడుకుంటూ బిందు సేద్య పద్ధతిలోగాని, తుంపర సేద్య పద్ధతిలోగాని నీటి తడులు ఇవ్వాలి.. సాధారణ పద్ధతిలో కాలువల ద్వారా నీటి తడులు ఇచ్చే రైతులు చాలు విడిచి చాళ్ళలో నీటి తడులు ఇచ్చినట్లయితే కొంతవరకు నీటిని పొదుపు చేయడంతో పాటు అధిక విస్తీర్ణంలో పంటకి నీటి తడులు ఇవ్వడానికి అవకాశం కలుగుతుంది.. మొక్కజొన్న పంట నీటి ఎద్దడిని తట్టుకోదు కావున నీటి వసతి లేని రైతులు పంట దెబ్బతినకుండా పంటపై పైపాటుగా లీటరు నీటికి 10.0 శాతం డైఅమ్మోనియం ఫాస్ఫేట్‌ని 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారి చేయాలి.. బెట్ట పరిస్థితుల్లో ముఖ్యంగా పత్తి పంటలో రసంపీల్చు పురుగులైన తెల్లదోమ, తామర పురుగులు, పేనుబంక ఉధృతి అధికమయ్యే అవకాశం ఉంటుంది. కావున రైతులు ఉధృతిని బట్టి లీటరు నీటికి 0.2 శాతం ఎసిటామిప్రిడ్ లేదా 2.0 శాతం పిప్రోనిల్ లేదా 0.3 శాతం ఫ్లోనికామైడ్ వంటి మందులని మార్చి, మార్చి 10 రోజుల వ్యవధిలో పిచికారి చేయాలి.. బెట్ట పరిస్థితుల్లో కాత దశలో ఉన్న పత్తి పంటలో గులాబీ రంగు పురుగు ఆశించడం వల్ల గుడ్డి పూలు ఏర్పడడం, కాయను ఆశిస్తే పత్తి నాణ్యత తగ్గే అవకాశం ఉంది కావున రైతులు పురుగు నష్ట పరిమితి దాటిన వెంటనే 5% వేప గింజల కాషాయం లేదా లీటరు నీటికి 5.0 శాతం వేపనూనెను (1500 పిపియం) పిచికారి చేయాలి. తరువాత పైపాటుగా లీటరు నీటికి 2.0 శాతం క్వినాల్ ఫాస్ లేదా 2.0 శాతం ప్రొఫెనోపాస్ లేదా 1.5 శాతం థయోడికార్బ్ లేదా 0.4 శాతం ఇమామెక్టిన్ బెంజోయెట్ మందుని పిచికారి చేయాలి.. బెట్ట వాతావరణ పరిస్థితుల్లో వరి పంటలో పచ్చదోమ మరియు ఆకుముడుత ఆశించే అవకాశం ఉంది కావున పచ్చదోమ నివారణకి లీటరు నీటికి 0.4 శాతం డైఫ్యూరాన్ లేదా 1.6 శాతం బ్యూప్రోజిన్ మందును మరియు ఆకుముడుత నివారణకి లీటరు నీటికి 2.0 శాతం కార్టాప్ హైడ్రాక్లోరైడ్ మందుని పిచికారి చేయాలి..


దిన పత్రిక తొలి సమయం
వాస్తవమే గమ్యం! గమనం!!
ఆదివారం 09 నవంబర్ 2025

# శనీశ్వరుడి ప్రత్యేకతలు



హిందూ సంస్కృతీ, సంప్రదాయాలలో శనిగ్రహానికి విశిష్టమైన ప్రాధాన్యత వుంది. కాలమానప్రకారం చంద్రడు పక్షంలోని పదమూడవ రోజును త్రయోదశి అని అంటారు. ఇది సంవత్సరంలో పన్నెండుసార్లు వస్తుంది. ఇందులో కొన్నింటికి హిందూ ధర్మంలో ప్రత్యేక విశిష్టత వుంది. శనికి త్రయోదశి అంటే చాలా ఇష్టం. అందుకే శనివారంనాడే శనిగ్రహానికి పూజలు నిర్వహిస్తారు. ఏ త్రయోదశి అయితే శనివారంరోజు సంభవిస్తుందో.. ఆరోజున శని విగ్రహాన్ని "శనీశ్వరుడి"గా పిలుచుకుంటారు. ఇటువంటి సమయంలో శని మానవులు కోరుకున్న యోగాలను అందించి, మూడు దోషాలను దూరం చేస్తాడని ప్రజలు విశ్వసిస్తారు. మొత్తం నవగ్రహాలకు ఈ శనీశ్వరుడు అధిపతి. పురాణాలప్రకారం త్రయోదశినాడు శనైశ్చరుని భక్తితో ఆరాధించిన వారికి ఎటువంటి అవాంతరాలు కలగుండా.. వారికి శుభం జరుగుతుందని తెలిపి వుంది. భూమి సూర్యుని చుట్టూ తిరగడానికి 24 గంటలు పడుతుంది. అదే శనిగ్రహం సూర్యుని చుట్టూ తిరగడానికి ఏకంగా 30 సంవత్సరాల కాలం పడుతుంది. అందుకే శనిగ్రమాన్ని "మందుడు" అని మహర్షులు పేరు పెట్టారు. అంతేకాదు... శనిగ్రహుడు జీవరాసులను సత్యమార్గంలో నడిపించడానికి అవతరించాడని కూడా వారు పేర్కొంటున్నారు. సాధారణంగా చాలామంది శని పేరు వినగానే అందరూ భయపడిపోతారు. ఆందోళనలకు గురి అవుతుంటారు. అయితే ఆయన్ని భక్తితో శ్రద్ధగా కొలిస్తే.. సకలఐశ్వర్యాలతోపాటు శుభాలను ప్రసాదిస్తాడని నమ్ముతారు. శనివారం – త్రియోదశినాడు నల్లటి దుస్తులు ధరించి, శనిస్వామికి నువ్వులనూనెతో అభిషేకం చేయిస్తే సంతోషిస్తాడని భక్తులు నమ్ముతుంటారు.


మందపల్లి మందుడు :తూర్పుగోదావరి జిల్లాలోని కొత్తపేట మండలంలో మందపల్లి అనే గ్రామం వుంది. ఈ గ్రామంలోనే ప్రాచీనమైన శనీశ్వరాలయం వుంది. ఈ ఆలయానికి దగ్గరలోనే ధండిచి మహర్షి ఆలయం కూడా వుంది. పురాణాల ప్రకారం.. ధండిచి మహర్షి అసురులను చంపడానికి ఇంద్రుడికి తన వెన్నుముకను దానంగా ఇచ్చాడు. మందపల్లి శనీశ్వర స్వామి ఇతర ఆలయాలకు కాస్తంత భిన్నం. శత్రు, రోగ, రుణ బాధల నుంచి విముక్తి కోసం వేలాదిమంది భక్తులు వస్తుంటారు. జాతక చక్రంలో శనితో సమస్యలున్నవారు కూడా వస్తుంటారు. పూర్వం అశ్వత్థ్, పిప్పలాదులనే రాక్షసులు ఈ ప్రాంతంలో తపస్సు చేసుకునే మునులను సంహరించి వారిని భక్షించేవారట. అప్పుడు వారంతా వెళ్లి అక్కడే పరమేశ్వరుని తపస్సులో ఉన్న శనీశ్వరునితో మొరపెట్టుకున్నారట. వారి ఆవేదనలను విన్న శనీశ్వరుడు ఆ రాక్షసులను హతమార్చాడు. అసుర సంహారం వల్ల కలిగిన బ్రహ్మహత్యాపాతకాన్ని నివారించుకునేందుకు మందపల్లిలో శివలింగాన్ని ప్రతిష్ఠించి పూజలు చేశాడట. అప్పట్నుంచి ఆ ఆలయం శన్కైశ్చర క్షేత్రంగా పేరుపొందింది. అర్ధాష్టమశనితోనూ బాధపడేవారు ఈ స్వామికి తైలాభిషేకం జరిపిస్తే అవన్నీ తొలగిపోతాయని ప్రతీతి. ఇటీవలే కర్ణాటకలోని ఉడుపిలో దేశంలోనే అతిపెద్దద్కైన శనీశ్వరుడి విగ్రహాన్ని (23 అడుగులు) ఆవిష్కరించారు.



# వ్యతిరేకతల నివారణకు క్రీం బగళాయై నమః

పీతాంబరాం తాం ద్విభుజాం త్రినేత్రాం గాత్రగోజ్జ్వలా శిలా ముద్గర హస్తాం చ స్మరేత్తాం బగళాముఖీమ్"జిహ్వాగ్రమాదాయ కరేణ దేవీం వామేన శత్రూన్ పరిపీడయంతీం గదాభిఘాతేన చ దక్షిణేన పీతాంబరాఢ్యాం ద్విభుజాం భజామి"మన చుట్టూ ఉండే ప్రకృతికి సంబంధించిన ఎండ, వాన, చలి వంటి ప్రతికూలతలను తట్టుకోవడానికి మనం ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. సాధారణంగా మనం తట్టుకునే శక్తి ఉన్నంత వరకు ఏ అంశమైనా ప్రతికూలత కాదు. మన శరీరం, మనస్సులు తట్టుకోలేనప్పుడు మాత్రమే దానిని 'ప్రతికూలత' అంటాం. ఇవి మన చుట్టూ వుండే వ్యక్తులలో, వాతావరణంలోనే కాకుండా మనలో కామ క్రోధాదుల రూపంలోనూ ఉండవచ్చు. మనలోనూ, మనతోనూ వుండే విరోధుల, వ్యతిరేకతలను మనం నిత్యం అధిగమిస్తుండాల్సి వస్తుంది. అదే విధంగా మాత్సర్యం, ఈర్ష్యాది గుణాలవల్ల మనం పొందే సుఖసంతోషాలు మనం పొందలేకుండా పోయే అవకాశం ఉంది. వాటిని మళ్లీ సాధించుకుంటూ ఉండాలి. మన మనస్సైనా, ఇతరులైనా అనవ సరంగా మాట్లాడటం వల్ల వచ్చే సమస్యలను అధిగమించడానికి కూడా మనం ప్రయత్నిస్తూ ఉండాలి. మానవ మాత్రమైన ప్రయత్నాలన్నీ ఒక స్థాయి దాటిన తర్వాత పనికిరావు. అవతలి వారి వ్యతిరేకతల స్థితి తీవ్రంగా ఉంటున్నప్పుడు మనం శక్తిపైన ఆధారపడక తప్పదు. ఆ శక్తులు అనేక రూపాలలో ఉన్నప్పటికీ వ్యతిరేకతలను నివారించగలిగే ప్రత్యేక శక్తి కలిగిన అమ్మవారు 'బగళాముఖీ దేవి'. ఈ అమ్మవారి స్తోత్రాదులు శ్రద్ధతో ప్రతిరోజూ కదలకుండా కూర్చుని నియమబద్ధంగా పఠిస్తే మనలో, మనతో వున్న వ్యతిరేక ప్రభావాలు పోతాయి. మన మాటకు విలువ పెరుగుతుంది. వాక్కును నియమించే శక్తికూడా వస్తుంది. మనం తట్టుకోలేని వ్యతిరేకతలు మనకు వస్తున్న సందర్భంలో మనం ఈ అమ్మవారిని ప్రతిరోజూ ఒక గంటసేపు నియమబద్ధంగా ప్రార్థించడం వల్ల మేలు కలుగుతుంది. 'క్రీం బగళాయై నమః' అనే మంత్రాన్ని అవసరానుకూలంగా, శ్రద్ధాభక్తులతో జపిస్తే మన చుట్టూ అనవసరంగా మాట్లాడేవారు దూరమవుతారు. మన మాటకు, చేష్టకుకూడా ప్రత్యేక శక్తి ఏర్పడుతుంది. ధర్మబద్ధమైన మన జీవన యానానికి అనుకూలతలు ఏర్పడి, కాలం సుగమం అవుతుంది.

# హడావుడిగా స్నానం చేయడం సరైంది కాదు!



ప్రస్తుత ఆధునిక యుగంలో ప్రతిఒక్కరికి స్నానం ఎలా చేయాలోనన్న విషయం అస్సలు తెలియదు. హడావుడిగా బాత్‌రూమ్‌లోకి వెళ్లడం, అలా నాలుగు మగ్గులు ఒంటి మీద నీళ్ల చల్లుకుని స్నానం అయ్యిందనిపించుకుని పనులకు బయలుదేరడం.. ఇలా చాలామంది చేస్తుంటారు. మరికొంత మంది అసలు మొత్తం శరీరం తడవకుండానే స్నానం అయిపోయిందనిపిస్తుంటారు. అయితే.. ఈ విధంగా స్నానం ఆచరించడం ఏమాత్రం సరైంది కాదని జ్యోతిష్య నిపుణులు చెబుతున్నారు. స్నానం ఆచరించుటకు సరైన విధి వుంది. దాని ప్రకారం నడుచుకుంటేనే స్నానం ఆచరించినట్లవుతుంది. దీని గురించి తెలుసుకోవడం కంటే.. మరో విషయాన్ని తెలుసుకోవాల్సి వుంది. స్నానాలు పలురకాలుగా వుంటాయి. అవేమిటంటే.. సముద్రస్నానం : స్నానాలన్నింటిలో ఇది ఎంతో శ్రేష్టమైంది. ఎందుకంటే ఆ నీటిలో ఉప్పు ఉంటుంది. ఉప్పు వలన శరీరంలోని మలినాలు పూర్తిగా నశించి.. శుభ్రం అవుతారు. అప్పుడు ఎంతో హాయిగా అనుభూతి పొందుతారు. నదీ స్నానం : సముద్ర స్నానం తర్వాత ఉత్తమమైంది నదీ స్నానం. ఉదయాన్నే నదీ స్నానం చేయటం వలన చర్మరోగాలు దరిచేరవు. నదులు కొండలూ, కోనలు, చెట్లూ అడవుల గుండా ప్రవహించడం వలన వాటిలో ఎన్నోఔషధ విలువలు చేరుతాయి. అందకే నదీ స్నానం ఆరోగ్యదాయకం అని చెప్తారు. పుష్కర స్నానం : పుష్కర సమయంలో స్నానం చేయడం వలన స్త్రీ, పురుషుల చేత పుట్టినప్పటి నుంచీ చేయబడిన పాపం తొలిగిపోతుంది అని నమ్మకం. ఆ సమయంలో మనమే కాదు, ముక్కోటి దేవతలు నదిలో స్నానం ఆచరించి తరిస్తారని భక్తుల విశ్వాసం.

ఇంట్లో స్నానం : పుష్కరస్నానం తర్వాత వచ్చేది ఇంట్లో చేసే స్నానం. ఎక్కువ వేడిగానీ, బాగా చల్లగా ఉన్న నీటితో గానీ స్నానం చేయకూడదు. గోరువెచ్చటి నీటితో స్నానం చేయటం వలన శరీరానికి హాయి చేకూరుతుంది. రోగులు, చిన్నపిల్లలు దీనికి మినహాయింపు. హడావుడిగా కాకుండా ఒక పద్ధతిలో స్నానం ఆచరించాల్సి వుంటుంది. స్నానం చేయటం అనేది ఒక విధి మాత్రమే అనుకుని ముగించుట కన్నా అది ఒక భోగంలా సంతృప్తిగా అనుభవించుట నేర్చుకోవాలి. అందుకే ఆనాడు స్నానఘట్టాలు, స్నాన గదులకు మన వారు ఎంతో ప్రాముఖ్యత ఇచ్చి వుంటారు.

# ఇచ్చేది, ఇప్పించేదీ భగవంతుడే!

పూజలు, వ్రతాలు, నోములు, దానాలు వంటి పుణ్యకార్యాలు ఏవి చేసినా కర్త ఏదో ఫలాన్ని ఆశించడం సర్వసాధారణం. కోర్కెలు లేకుండా ఎవ్వరూ సాధారణంగా పుణ్యకార్యాలు చేయరు. ఎవరైనా నిష్కామంగా అవి చేస్తున్నారంటే నిజంగానే వాళ్లు 'భగవద్విజ్ఞానం' పూర్తిగా అర్థమైనవారని తెలుసుకోవాలి. అటువంటివారు చాలా అరుదు. కోర్కెల కోసం పూజా వ్రతాదులు చేసేవారికి తాము పూజిస్తున్నది దేవతలనో, భగవంతుడినో కూడా తెలియని స్థితి ఉంటుందంటే పొరపాటు కాదు. 'ఎవరిని పూజించినా ఆ పరమేశ్వరునికే చేరుతుంది. అందరూ ఒక్కటే. అన్ని మార్గాలూ చివరికి మనలను చేర్చేది ఒకే గమ్యానికి..' ఇటువంటి మాటలు ఈ విషయాన్నే నిరూపిస్తాయి. 'భగవద్గీత'లో శ్రీకృష్ణ భగవానుడు 'దేవాన్ దేవయజో యాన్తి మద్భక్తా యాన్తి మామపి' (7–23) అన్న అసలు రహస్యం చెప్పారు. అంటే, 'దేవతలను పూజించేవారు దేవతాలోకాలకు వెళతారు. కానీ, నా భక్తులు నాదైన పరమలోకానికి చేరుకుంటారు' అన్నారాయన. 'అల్పబుద్ధి కలిగిన మానవులే దేవతలను పూజిస్తారు. కానీ, ఆ దేవతలు ఇచ్చే ఫలాలు పరిమితమైనవి, తాత్కాలికమైనవి' అన్న పలుకులు స్వయాన ఆ దేవదేవునివే అంటే మనందరం తప్పక విశ్వసించాలి.

'దేవతారాధకులది అల్పబుద్ధి' అని శ్రీకృష్ణుడు ఎందుకన్నట్టు? నానారకాల దేవతలను పూజించేవారంతా ఎంతో శ్రద్ధతో, ఏకాగ్రతతో, తపస్సుతోనే తమలోని భక్తిని చాటుతుంటారు. దృఢదీక్షలూ చేపడుతుంటారు. వారి భక్తికి, ఉపాసనకు తగ్గట్లుగానే కోర్కెలు సైతం తీరుతూనే ఉంటాయి. దానితో ఆ దేవతల పట్ల వారిలోని శ్రద్ధ మరింత పెరుగుతుంది. కానీ, ఇక్కడ మనం గ్రహించవలసిన సత్యమొకటున్నది. దానినే శ్రీకృష్ణ భగవానుడు వెల్లడించాడు. 'ఎవరేని ఒకానొక దేవతను పూజించగోరగానే నేనే వారి శ్రద్ధను సుస్థిర పరుస్తాను. అలా వారు ఆ దేవతకు అంకితమయ్యేటట్లు చేస్తాను (7–21)'. 'ఇంతటి శ్రద్ధతో వారు ఒక ప్రత్యేకమైన దేవతను పూజించి తమ కోర్కెలను ఈడేర్చుకుంటారు. కానీ, నిజానికి ఆ వరాలన్నీ కేవలం నా ద్వారానే ఇవ్వబడతాయి (7–22)'. చాలామంది ఈ వాస్తవాన్ని తెలుసుకోలేకపోతున్నారు. అందుకే, వారిని 'అల్పబుద్ధి పరులు'గా దేవదేవుడు 'భగవద్గీత'లో అభివర్ణించాడు. పిల్లలు అమ్మను డబ్బు అడిగితే 'నాన్న ఇచ్చిన డబ్బునే' ఆమె వారికిచ్చినట్టు. ఇదీ అలాంటిదే. తనకు 'అమ్మనే డబ్బు ఇస్తున్నదన్న' అమాయకత్వం ఆ పిల్లలది. కానీ, ఎప్పుడైతే వారు జ్ఞానవంతులవుతారో అప్పుడు నాన్నకు ఆధీనులవుతారు. నాన్న నుంచే నేరుగా అన్నీ పొందుతారు. అయినా, ఆ వేళలోనూ అమ్మపట్ల అనురాగంతో, గౌరవంతోనే ఆ పెరిగిన పిల్లలుంటారు. (ఈ రోజుల్లో ఆడవారూ సంపాదిస్తున్నారు అదే వేరే విషయం). అనేకమంది భక్తుల నైజం ఇలానే ఉంటుంది. వారు అందరు దేవతలను ఆరాధించినా పూజించేది భగవంతుడినే. భగవంతుడు– దేవతల సంబంధం గురించిన ఈ విషయాన్ని తెలుసుకోగలగడమే ఇక్కడ ముఖ్యం. ఫలితంగా మనలోని అల్పబుద్ధిని అధిగమించవచ్చు.

నిత్యోనిత్యానాం చేతనశ్చేతనానాం
ఏకో బహూనాం యో విదధాతి కామాన్




– కఠోపనిషత్ (2.2.13)

జీవులందరు నిత్యులే. వారిలో మానవులు, దేవతలు కూడా వస్తారు. వారంతా చైతన్యపూర్ణులే. అయితే, నిత్యులలో పరమనిత్యుడు, చైతన్యులలో పరమ చైతన్యపూర్ణుడు భగవంతుడే. ఆతడు మాత్రం ఒక్కడే. మిగిలినవారంతా అనంతసంఖ్యలో ఉంటారు. ఆ ఒక్క భగవంతుడే మిగిలిన అందరి అభీష్టాల (కోరికలు)ను తీరుస్తుంటాడు. నిజానికి సర్వుల సకల అభీష్టాలను తీర్చేది, తీర్చగలిగేది దేవదేవుడైన భగవంతుడు మాత్రమే. ఆయన ఇచ్చిన వాటినే దేవతలు తమ చేతుల మీదుగా భక్తులకు ఇస్తుంటారు. ఇటువంటి 'పరమాద్భుత కర్మలు' చేసే భగవంతుడిని తెలుసుకోవాలంటే 'భగవద్గీత'ను ఆశ్రయించవలసిందే. అప్పుడు 'భగవద్విజ్ఞానం'తో కూడిన భగవదాశ్రయం మనకు లభిస్తుంది. ఫలితంగా ఇహపరాలలో సమస్తాభీష్టాలూ నెరవేరుతాయి.

# కర్మ ఫలితమే అదృష్టం

"మనం జీవితంలో ఆచరించే కర్మను బట్టే మన అదృష్టం ఆధారపడి ఉంటుంది. ఇదే జీవిత రహస్యం. అందుకే ఎవరి అదృష్టం వారి చేతల ద్వారానే నిర్ణయించబడుతుంది కానీ మరేది కాదు" అంటారు మహాత్మా కబీరు. శక్తి వంచన లేకుండా చేసే కృషి వల్లే అదృష్టం కలుగుతుందనేది కబీరు అభిప్రాయం. కష్టేఫలే, కృషితో నాస్తి దుర్భిక్షం అని మన పెద్దలు చెప్పిందీ ఇదే. మనిషి జీవితం ఎన్నెన్నో మలుపులు తిరుగుతుంటుంది. ప్రతి మలుపూ ఏదో ఒక ప్రభావాన్ని చూపుతుంది. మనం చేసే మంచి పనులు మన అదృష్టాన్ని నిర్ణయిస్తాయని కొందరంటే మనం గతంలో చేసుకున్న దాన్ని బట్టే ఈ స్థితి అని మరికొందరంటారు. విష్ణుమూర్తి ఈ భూమ్మీద రామునిగా అవతరించి.. తనకు ఎదురైన కష్టాలను సహనంతో ఎదుర్కొని, నిరంతరం సత్కర్మలను ఆచరించి పురుషోత్తముడయ్యాడు. శ్రీకృష్ణుడు కూడా.. అదృష్టం కోసం ముక్కుమూసుకుని తపస్సు చేయాలని చెప్పలేదు. పూజలు, వ్రతాలు, ఉపవాసాలు చేయాలని బోధించలేదు. సంసారం దుఃఖసాగరమని నిరాశపడకుండా మనిషి సహజ స్వభావమైన కర్మ చేయాలని, ఆ చేసేదేదో మంచి కర్మ చేయాలని అర్జునికి బోధిస్తాడు.

# హరే రామ హరే రామ- రామ రామ హరే హరే ?



'బ్రహ్మాండ పురాణం'లోని ఈ 'మహామంత్రం'తో కూడిన బృహత్ 'జపయజ్ఞం'లో భక్తులు అధికసంఖ్యలో భాగస్వాములు కావాల్సిందిగా ఒడిశా జగన్నాథపురి స్వామి చిన్మయ కృష్ణదాస ఇటీవల పిలుపు నిచ్చారు. ఈ మంత్రం గొప్పతనం పై పురాణంలో ఎంతో వివరంగా ఉన్నట్టు ఆయన చెప్పారు. '1000 విష్ణు నామాలూ 1 రామ నామం, 3 రామ నామాలూ 1 కృష్ణనామం. ఈ 'మహామంత్రం'లో కృష్ణని నామం 4 మార్లు వుంది.

కనుక, 4 కృష్ణ నామాలూ 12 రామ నామాలు. అలాగే, ఇందులో రామ నామం కూడా 4 మార్లు వున్నందున, 12๑4ొ 16 రామ నామాలూ 1 'మహామంత్రం'. ఒక రామ నామం వెయ్యి విష్ణు నామాలకు సమానం కాబట్టి, 16 రామ నామాలూ 16,000 విష్ణు నామాలు. ఈ లెక్కన, 1 మాల (108 పూసలూ 16,000 %ఇ% 108ొ 17,28,000 విష్ణు నామాలు. 16 మాలలూ 17,28,000 16ొ 2,76,48,000 విష్ణు నామాలు. 'మంత్రాలన్నిటిలోకీ రాజువంటిది ఈ మహామంత్రం. అందువల్లే, కలియుగంలో మానవులకు మోక్షాన్ని చేకూర్చే అత్యంత శక్తివంతమైన మంత్రంగా దీనినే శాస్త్రాలు పేర్కొన్నాయి' అని కృష్ణదాస తెలిపారు. ఈ జపయజ్ఞంలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ఎవరికి వారు తమ శక్తి కొలది 'హరే కృష్ణ' మంత్రాన్ని జపించాలని ఆయన చెప్పారు. 'ప్రతి రోజూ కనీసం 10 నిమిషాలపాటు మంత్రాన్ని జపించవలసిందిగా ఆయన సూచించారు. 2025వరకు అంతా కలిసి 108 కోట్లమేర జపయజ్ఞంలో భాగస్వాములను చేసేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించినట్లు ఆయన పేర్కొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101